https://epaper.dksaardyamlochaatimpu.com




E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

# డీకే సారథ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 17 సంచిక : 301 | ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ | మంగళవారం, సెప్టెంబర్,1, 2026 | పేజీలు : 8 వెల : రూ.1/-

## రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్

### హల్ద్వానీ 'శుద్ధీకరణ' వివాదంలో కేసు నమోదు

**న్యూఢిల్లీ,ఆగస్టు31:**కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యాయి. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదైంది. మల్లికార్జున ఖర్గే ర్యాలీ అనంతరం జరిగిన 'శుద్ధీకరణ' కార్యక్రమంపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తమ సామాజిక వర్గం మనోభావాలను దెబ్బతీశాయని వాల్మీకి కమ్యూనిటీకి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఆగస్టు 29న రాహుల్ గాంధీ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలు తమ కమ్యూనిటీని అవమానించేలా ఉన్నాయని అమిత్ కుమార్ ఆరోపించారు. ఖర్గే ర్యాలీ జరిగిన అనంతరం హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన 'ఆచార, పరిశుభ్రత కార్యక్రమాన్ని' రాహుల్ గాంధీ తప్పుగా చిత్రీకరించారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిని అంటరానితనం పాటించే వారిగా, దళిత వ్యతిరేకులుగా చిత్రీకరించడం తమ మనోభావాలను దెబ్బతీసిందని ఆరోపించారు. అమిత్ కుమార్ తాను ఎస్సీ కమ్యూనిటీకి చెందిన వ్యక్తినని తెలిపారు. తాము నిర్వహించిన కార్యక్రమానికి మల్లికార్జున ఖర్గే ర్యాలీతో ఎలాంటి సంబంధం లేదని



స్పష్టం చేశారు. అంతేకాకుండా, వివిధ కులాలకు చెందిన వ్యక్తులతో పాటు ఎస్సీ కమ్యూనిటీకి చెందిన వారు కూడా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు సమయంలో అమిత్ కుమార్‌తో పాటు శ్రీ రామ్ సేన ధర్మార్థ సేవా న్యాస్‌కు చెందిన వినోద్ ఆర్య కూడా ఉన్నారు. రాహుల్ గాంధీని అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## అభివృద్ధే నా నైజం..

## రాజకీయాలు చేయను

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు

**ఖమ్మం,ఆగస్టు 31:**ఖమ్మం జిల్లాలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన సభలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. సమాజంలో అభివృద్ధి, ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయమని, పదవుల కోసం ఎప్పుడూ ఎవరినీ అడగలేదని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధి నా నైజం.. రాజకీయాలు చేయను తాను రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఎప్పుడూ రాజకీయాలు చేయాలని అనుకోలేదని తుమ్మల తెలిపారు. "నాకు పదవి కావాలని ఏనాడూ ఎవరినీ అడగలేదు. గతంలోనూ, ఇప్పుడు కూడా ప్రత్యేకంగా ఖమ్మం కావాలని కోరుకోలేదు. ఏ పార్టీని వ్యతిరేకించడం గానీ, ధిక్కరించడం గానీ నా ఉద్దేశం కాదు. నిరంతరం పని చేసే ముఖ్యమంత్రికి అండగా నిలవడమే నా బాధ్యత. మీరు ఓటు వేస్తారనే ఆశతో నేను ఈ రోడ్డు వేయడం లేదు. నన్ను గెలిపించిన మీ ఋణం తీర్చుకోవడానికే పనులు చేపడుతున్నాను" అని పేర్కొన్నారు.



గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలోనూ అడిగి నిధులు తెచ్చానని గుర్తుచేశారు. ఖమ్మంలో మంచినీటి సమస్యకు పరిష్కారంగా సీఎం రేవంత్ రెడ్డి రూ.250కోట్లు ఇచ్చారని మంత్రి తెలిపారు. ప్రాంతం అభివృద్ధి చెందాలంటే దౌర్జన్యాలు, భూకబ్జాలు ఉండకూడదని, లా అండ్ ఆర్డర్ అదుపులో ఉండాలని హెచ్చరించారు. అధికార పార్టీ నాయకులు తప్పు చేసినా కప్పిపుచ్చే ప్రసక్తే లేదని, తప్పు చేసిన వారిని కాపాడటానికి తాను ఏనాడూ పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేయలేదని తేల్చిచెప్పారు.

## భారత్‌కు భారీ వరద ముప్పు?

### హిమాలయాల్లో 200 ప్రమాదకర సరస్సులు గుర్తింపు



**న్యూఢిల్లీ,ఆగస్టు31:**నేపాల్‌లో సంభవించిన భారీ వరదలు మరోసారి హిమాలయ ప్రాంతాల్లోని హిమానీనద సరస్సులపై ఆందోళనలను పెంచాయి. నేపాల్-టిబెట్ సరిహద్దులో హిమానీనదం విస్ఫోటనం కారణంగా భోటేకోశి, త్రిశూలి నదుల్లో భారీగా వరదలు సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనతో మధ్య నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో తీవ్ర నష్టం జరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. అడపాదడపా కురుస్తున్న భారీ వర్షాలు, టిబెట్‌లో నదీ మూల ప్రాంతానికి సమీపంలో కొత్తగా తాత్కాలిక సరస్సు ఏర్పడటంతో భోటేకోశి నదిలో నీటిమట్టం మళ్లీ పెరిగినట్లు సమాచారం. దీంతో దిగువ ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తత ప్రకటించారు. నేపాల్‌లో జరిగిన ఈ ఘటనతో ఇప్పుడు భారత హిమాలయ ప్రాంతాల్లో ఉన్న హిమానీనద సరస్సుల భద్రతపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సీనియర్ సలహాదారు డాక్టర్ భూపేంద్ర మిలి తెలిపిన వివరాల ప్రకారం, భారత హిమాలయ ప్రాంతంలోని 11 నదీ పరీవాహక ప్రాంతాల్లో సుమారు 28,000 హిమానీనద సరస్సులు ఉన్నాయి. వాటిలో దాదాపు 7,500 సరస్సులు భారతదేశంలోనే ఉన్నట్లు అంచనా. ఒక్క గంగా నదీ పరీవాహక ప్రాంతంలోనే 4,700కు పైగా హిమానీనద సరస్సులు ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే వీటిలో కొన్ని సరస్సులు అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సుమారు 195 నుంచి 200 సరస్సులను అధిక ప్రమాదం ఉన్న 'ఎ' కేటగిరీ' సరస్సులుగా గుర్తించినట్లు సమాచారం.

## ఎడ్యుకేషన్ హబ్‌గా హుస్నాబాద్: మంత్రి పొన్నం



సిద్దిపేట జిల్లా, ఆగస్టు 31: జిల్లాలోని హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన కొనసాగుతోంది. ఉమ్మాపూర్‌లో రూ.7.28 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న శాతవాహన యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల బాలికలు, బాలుర నూతన హాస్టల్ భవనాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. హుస్నాబాద్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామన్నారు. వచ్చే సంవత్సరం ఆగస్టు లోపు ఇంజినీరింగ్ కళాశాలను పూర్తి చేసి జాతీయ జెండా ఎగరవేస్తామని చెప్పారు.తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ హుస్నాబాద్ నియోజకవర్గంలోనే పూర్తవుతుందని మంత్రి తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ కళాశాలకు త్వరలో మరో రెండు బస్సులను తీసుకొస్తామని వెల్లడించారు. విద్యా ప్రమాణాలు బాగుంటేనే విద్యాసంస్థలు అభివృద్ధి చెందుతాయన్నారు. త్వరలో హుస్నాబాద్‌కు కబడ్డీ అకాడమీని తీసుకొస్తామన్నారు. సౌకర్యాలు మావి ర్యాంకులు తెచ్చే బాధ్యత మీది అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## తుక్కుగూడ నర్సు హత్య కేసు.. అత్యాచారం జరిగినట్టు నిర్ధారణ

హైదరాబాద్, ఆగస్టు 31: తుక్కుగూడ నర్సు హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. నర్స్‌పై అత్యాచారం జరిగినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. నిందితుడు సనావుల్లా కూడా అత్యాచారం చేసినట్టు అంగీకరించాడు. దీంతో పోలీసులు రేప్ సెక్షన్ ఆల్టర్ చేయనున్నారు. ఓ ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న యువతి శనివారం) అనుమానాస్పద స్థితిలో మరణించిన విషయం తెలిసిందే.రాఖీ పండగ సందర్భంగా తోటి నర్సులందరూ స్వగ్రామాలకు వెళ్లగా.. హాస్టల్‌లో ఒంటరిగా ఉన్న యువతి హత్యకు గురైంది. దీంతో పహాడీ షరీఫ్ పోలీసులు దర్యాప్తు చేపట్టి.. ఆసుపత్రి సమీపంలోని కార్ల మెకానిక్ షాపులో పని చేస్తున్న సనా వుల్లా ఈ నేరానికి పాల్పడినట్టు గుర్తించారు. కిటికీ నుంచి నిందితుడు హాస్టల్‌లోకి ప్రవేశించినట్టు



తెలుస్తోంది. అత్యాచారాన్ని నర్సు అడ్డుకోవడంతో.. సనా వుల్లా ఆమెను హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

## ఇంకెంత మంది ఆడబిడ్డలు బలైతే

## ప్రభుత్వం మేల్కొంటుంది: హరీశ్ రావు

హైదరాబాద్, ఆగస్టు 31: తెలంగాణలో ఆడబిడ్డల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. తుక్కుగూడలో నర్స్ హత్య ఘటనపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆస్తులకే కాదని.. ప్రజల ప్రాణాలకు కూడా భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. గురుకులంలో చదివి, పేదరికాన్ని జయించి నర్సుగా సేవలందిస్తున్న ఆడబిడ్డ దారుణహత్యకు గురికావడం తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య అనంతరం అత్యాచారం జరిగినట్లు వస్తున్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అరాచకాలు పెరిగి, శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని విమర్శించారు. హోం శాఖను కూడా నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో పరిస్థితులు ఇంత దారుణంగా మారుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. ఇంకెంత మంది ఆడబిడ్డలు బలైతే ప్రభుత్వం మేల్కొంటుందని హరీశ్ ప్రశ్నించారు. 'మహిళలకు భద్రత



కల్పించలేని మీకు హోం శాఖ నిర్వహించే నైతిక హక్కు ఉందా? ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, నిందితుడికి వెంటనే శిక్ష పడేలా చేయాలి. రాష్ట్రంలో దిగజారుతున్న మహిళల భద్రతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని పక్షాన డిమాండ్ చేస్తున్నాం' అంటూ ఎక్స్‌లో హరీశ్‌రావు పోస్ట్ చేశారు.

## 'అసలైన శత్రువు ఎవరో గుర్తించండి'..

### ముస్లిం దేశాలకు ఇరాన్ సుప్రీం లీడర్ పిలుపు



**న్యూఢిల్లీ,ఆగస్టు31:**అమెరికా, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ముస్లిం దేశాలన్నీ ఐక్యంగా నిలబడాలని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా మొజ్తబా ఖమేనీ పిలుపునిచ్చారు. ఈ రెండు దేశాలే ఇస్లామిక్ దేశాలన్నింటికీ ఉమ్మడి శత్రువులని ఆయన అభివర్ణించారు. ముస్లిం దేశాల పాలకులు తమ నిజమైన శత్రువు ఎవరో తెలుసుకోవాలని, వారి ప్రణాళికలను అర్థం చేసుకుని ఎదుర్కోవాలని హితవు పలికినట్లు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ 'ఐఆర్ఎన్ఏ' వెల్లడించింది.

టెహ్రాన్‌లో జరిగిన మత పెద్దల సదస్సుకు పంపిన ఒక లేఖలో ఖమేనీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆరు నెలల క్రితం ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఖమేనీ తండ్రితో పాటు పలువురు సీనియర్ నేతలు మరణించారు. అప్పటి నుంచి ఆయన బహిరంగంగా ఎక్కడా కనిపించలేదు. 6 నెలల సుదీర్ఘ విరామం తర్వాత ఆయన నుంచి ఈ సందేశం వెలువడటం గమనార్హం.

## డాక్టర్ భీష్మ సేవలు మరువలేనివి..

### ఘనంగా డాక్టర్ భీష్మ పదవీవిరమణ కార్యక్రమం...



**మంచిర్యాల (డీకే చాటింపు):**
వైద్య వృత్తిని ప్రజా సేవగా భావించి, ఎంతో మంది ప్రజలకు వైద్య సేవలు అందించి, ప్రజా రక్షణకు పాటు పడిన డాక్టర్ భీష్మ సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు.

సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రం లో సివిల్ సర్జన్ గా విధులు నిర్వహించిన డాక్టర్ అట్టం భీష్మ పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కాగా భీష్మ అట్టం రాజు, మల్లక్క దంపతులకు 1965 లో జన్మించారు. 1988లో ఉస్మానియా మెడికల్ కళాశాల నుండి ఎంబి బీ ఎస్ పట్టా పొందారు. అనంతరం1993నుండి 2007వరకు అసిస్టెంట్ సివిల్ సర్జన్ గా విధులు నిర్వహించారు. 2007నుండి 2017వరకు డిప్యూటీ సర్జన్ గా, 2017నుండి 2026వరకు సివిల్ సర్జన్‌గా వైద్య సేవలు అందించారు.కుందారం, గోదావరఖని,ఆసిఫాబాద్, మంచిర్యాల లో విధులు నిర్వహించి అక్కడి ప్రజల మన్ననలు పొందారు.విద్యా దేవి ని 1993లో వివాహం చేసుకున్నారు.

వారి కుమారుడు శాంతన్ వైద్య వృత్తి, మరియు కోడలు శ్రీ గంధ కూడా వైద్యవృత్తి లో కొనసాగుతున్నారు.పదవి విరమణ అనంతరం, కుటుంబసభ్యులతో సంతోషంగా ఉండాలని కోరారు.

# విద్యకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి







మంచిర్యాల్ (డీకే చాటింపు)ఆగస్టు 31:ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో ఏర్పాటుచేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, సింగరేణి సంస్థ అధికారులు బుద్ధ ప్రకాష్, రాధాకృష్ణ, హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు సత్య చంద్ర దాస్, కాంతయ్యదాస్, వ్యవసాయ కమిటీ చైర్మన్ భానేష్, కార్పొరేటర్లు చిలువేరు జ్యోతి, శేరు శ్రీలక్ష్మి లతో కలిసి ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. అనంతరం పద్మనాయక ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రవేశపెట్టి, విద్యార్థులకు అల్పాహారం అందించి ఏకాగ్రతతో విద్యను అభ్యసించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యా బోధన అందిస్తుందని, ప్రీ ప్రైమరీ పాఠశాల నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి సంస్థ 8 కోట్ల రూపాయల సి.ఎం.ఆర్. నిధులను అందించడం అభినందనీయమని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ విద్యా సంవత్సరం 7 శాతం విద్యార్థుల నమోదు పెరిగిందని, ప్రైవేట్ పాఠశాలల నుండి దాదాపు 4 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరారని, వచ్చే విద్యా సంవత్సరంలో మరింత పెంపొందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ కొడంగల్, మధిర, మంథని తరువాత మంచిర్యాలలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ కిచెన్ నిర్వహణ బాధ్యతలు చేపట్టి జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లోని 17 మండలాల పరిధిలో 691 ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 42 వేల 450 మంది విద్యార్థులకు, 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదువుతున్న 6 వేల 654 మంది విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అమలు భాగస్వామిగా వ్యవహరిస్తుండగా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా కిచెన్ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన సుమారు 12 వేల చదరపు అడుగుల షెడ్‌లో ఈ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించడం జరిగిందని, ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను అత్యున్నత స్థాయిలో నిర్వహించేందుకు ఫుడ్ ల్యాబ్, మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్, ఆర్.ఓ. వాటర్ ప్లాంట్, బాయిలర్ ప్లాంట్, సెంట్రల్ గ్యాస్ బ్యాంక్, ఆటోమేటిక్ వెజిటబుల్ వాషింగ్ అండ్ కటింగ్ యూనిట్ వంటి ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, జన్నారం, మందమర్రి, లక్సెట్టిపేట, దండేపల్లి, కాసిపేట, నెన్నెల, హాజీపూర్, నాస్పూర్, భీమారం మండలాలు, జగిత్యాల జిల్లాలోని వెల్లటూరు, ఎండపల్లి మండలాలు, పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి, అంతర్గాం, పాలకుర్తి మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలకు, జూనియర్ కళాశాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. విద్యార్థులు ఉదయం పూట ఆకలితో పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు వెళ్లకుండా ఆరోగ్యకరమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం తీసుకుని ఉత్సాహంగా విద్యను అభ్యసించేలా చేయడం స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రాం ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల నమోదులో మంచిర్యాల రాష్ట్రంలో 3వ స్థానంలో నిలిచిందని ప్రథమ స్థానంలో నిలిచే విధంగా కృషి చేస్తామని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు రాష్ట్రంలోని అత్యున్నతంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిపై దాదాపు 27 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని, ఈ చర్యలతో ప్రభుత్వ విద్యా సంస్థలపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని, జిల్లా కేంద్రంలో కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధి మాట్లాడుతూ... సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా ఈ ప్రాంతంలో దాదాపు 50 వేల మంది విద్యార్థులకు ప్రతి ఉదయం సకాలంలో వేడిగా అల్పాహారం అందించేందుకు అక్షయపాత్ర ఫౌండేషన్ తో కలిసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కిచెన్‌లో ఏర్పాటు చేసిన ఆటోమేటెడ్ స్టీమర్లతో గంటకు 5 వేల 400 ఇడ్లీలు, ఆటోమేటిక్ దోశ మెషీన్‌తో గంటకు 2 వేల దోశలు, ఆటోమేటిక్ పూరీ మెషీన్‌తో గంటకు 3 వేల పూరీలు, సాంబార్, కూరల తయారీ యూనిట్ల ద్వారా 2 గంటలలో 5 వేల మంది విద్యార్థులకు సరిపడా ఆహారం, రైస్ కుకింగ్ పరికరాల ద్వారా కేవలం 15 నిమిషాలలో 1 వేయి మందికి సరిపడా అన్నం తయారు చేసే సామర్థ్యం ఉందని తెలిపారు. అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ప్రతిరోజూ వేలాది మంది విద్యార్థులకు అల్పాహారం అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, ఏకాగ్రత, విద్యాభ్యాసంపై సానుకూల ప్రభావం చూపుతుందని తెలిపారు. రాష్ట్రంలో దాదాపుగా 4 లక్షల మంది విద్యార్థులకు అందించడం జరుగుతుందని, ఇందులో సుమారు 20 శాతం సింగరేణి సంస్థ నిధులతో సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించేందుకు ఫౌండేషన్ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని గోదావరి తీరంలో పుష్కర ఘాట్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు –2027లో భాగంగా జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో పుష్కర ఘాట్, గూడెం శ్రీసత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి, రహదారుల విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. టైర్ 2 లో లక్షెట్టిపేటలో పుష్కర ఘాట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని, ఏర్పాట్లకు అవసరమైన నిధులు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని పుష్కర ఘాట్ల వద్ద సుమారు 6 లక్షల మంది భక్తులకు అవసరమైన ఏర్పాట్లు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.. పుష్కర ఘాట్ల ఏర్పాటుకు గాను ప్రభుత్వం 1 వేయి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ప్రజలకు అవసరమైన ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ.... మంచిర్యాల జిల్లాలో చారిత్రాత్మకమైన ఘట్టాలు చోటు చేసుకున్నాయని, ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం అందించేందుకు సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభించడం జరిగిందని, గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేసేందుకు భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాలలో రాష్ట్రంలో ప్రథమంగా శంకుస్థాపన చేయడం జరిగిందని, ఏర్పాట్లకు గాను 12 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, జిల్లాలోని మిగతా ఘాట్లకు 16 కోట్ల 70 లక్షల రూపాయలు, గూడెంలో పుష్కర ఘాట్ ఏర్పాటుకు 9 కోట్ల 50 లక్షల రూపాయలు, 58 కోట్ల రూపాయలతో గూడెంలోని శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం, మంచిర్యాలలోని శ్రీ విశ్వనాథ ఆలయం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులకు మూత్రశాలలు, బట్టలు మార్చుకునే గదులు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయడం జరుగుతుందని, దాదాపు 20 లక్షల నుండి 25 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీస్, మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్, అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ గురు రాఘవేంద్ర స్వామిమహారథోత్సవ వేడుకలు

**-స్వామివారికి ప్రత్యేక పూజలు... -పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు... -పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు... -భక్తులకు తీర్థ ప్రసాద వితరణ... -మూడు రోజులపాటు జరిగిన స్వామివారి ఉత్సవాలు...**







నారాయణపేట,(డీకే చాటింపు): భక్తుల కొంగుబంగారమైన శ్రీ శ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి 355 వ,సంవత్సరపు ఆరాధన మహోత్సవాల్లో భాగంగా ఉత్తరాధనోత్సవాలు నారాయణపేట జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు ఘనంగా జరిగాయి.ఈ ఉత్తరాధనోత్సవాలను పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కేంద్రం లోని పళ్ల శ్రీ గురు రాఘవేంద్ర స్వామి దేవాలయంలో సోమవారం మహా రథోత్సవ వేడుకలు భక్త జన సందోహం మధ్య కన్నుల పండువగా జరి గాయి.పుష్పాలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.ఈ వేడుకలకు భర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి వివిధ పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అంతకుముందు శ్రీ గురు రాఘవేంద్ర స్వామికి సుప్రభాతం నిర్మల్యం, విశేషాపుష్పాలంకరణ, కలకాభిషేకం, భజన పల్లకి, సేవా అలంకరణ పంక్తి, సర్వదర్శనం, మహా మంగళ హారతి,తీర్థప్రసాదవితరణ కార్యక్రమాలు జరిగాయి. శ్రీ శ్రీ శ్రీ రాఘవేంద్ర స్వామి 355 వ,సంవత్సరపు ఆరాధన మహోత్సవాల్లో భాగంగా మొదటిరోజు ఆగస్టు 29న(శనివారం) పూర్వారాధన,30న,(ఆదివారం)మధ్యారాధన, 31న(సోమవారం) ఉత్తరారాధన, మహారథోత్సవం జరిగింది. సెప్టెంబర్1న,(మంగళవారం) శ్రావణబహుళ పంచమి షోడశబాహు శ్రీలక్ష్మీనృసింహ స్వామి వారి 103వ సంవత్సరపు ప్రతిష్టాపనోత్సవ వార్షికోత్సవ కార్యక్రమాలు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ మూడు రోజులపాటు జరిగిన స్వామివారి ఉత్సవాలకు భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకుని,వచ్చే ఉత్సవాలనాటికి తమ కుటుంబాలను చల్లగా చూడాలని భక్తులు స్వామివారిని ప్రార్థించారు. స్వామివారి రథోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహ చారి, విద్వాన్ అనిల్ దేశాయి, అజలపూర్ రాఘవేంద్ర రఘు ప్రేమ్ జ్యోషి,రాఘవేంద్ర సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## యంచ గ్రామంలో పుష్కర ఘాట్ ప్రజల కోరిక మేరకు ఏర్పాటు చేయండి



ఆర్మూర్ విలేఖరి ఆగస్టు 31 (డీకే చాటింపు): గోదావరి పుష్కరాలు పురస్కరించుకొని గోదావరి నది బ్రిడ్జి వద్దగల నవీపేట మండలంలోని యంచ గ్రామంలో బస్సు బ్రిడ్జి పక్కన స్థలంలోనే పుష్కర ఘాట్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు సోమవారం కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించారు. కలెక్టర్ మరియు రెవెన్యూ దేవాదాయ శాఖ అధికారులు వారం రోజుల క్రితం స్థల పరిశీలన చేసి పుష్కర ఘాట్ ఏర్పాటుకు గ్రామస్తుల కోరిక మేరకు స్థలం నిర్ధారించారని తెలిపారు. కాగా ముందుగా నిర్ణయించిన స్థలంలో కాకుండా ఇతర ప్రాంతానికి తరలించాలని జరుగుతున్న తెర వెనుక ప్రయత్నాన్ని మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. మేము ఎవరికి వ్యతిరేకం కామని గ్రామానికి చేరువలో ఉంటే అభివృద్ధికి ఊతమిస్తుందని, జిల్లా కలెక్టర్ సూచించిన స్థలంలోనే ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన సాయి, ప్రశాంత్ ,ప్రవీణ్ కుమార్ తదితరులు వినతి పత్రం అందించారు.

## మనోహరాబాద్ -కొత్తపల్లి నూతన లైన్ రైలు ట్రయల్ రన్




ఆర్మూర్ విలేఖరి ఆగస్టు 31 (డీకే చాటింపు):మనోహరాబాద్ – కొత్తపల్లి (సిరిసిల్ల జిల్లా) వరకు కొత్తగా నిర్మించిన రైల్వే లైను దక్షిణ మధ్య రైల్వే అధికారులు ట్రయల్ రన్ చేపట్టారు. ఈ లైను రైలు కామారెడ్డి జిల్లా బస్వాపూర్ మీదుగా వెళ్తుంది. కాగా ట్రైలర్ రన్ లో భాగంగా బస్వాపూర్ కు రైలు రావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ స్వాగతం పలికారు. రైల్వే అధికారులు పట్టాలు సిగ్నలింగ్ వ్యవస్థను పరిశీలించారు.

## రైల్వే ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 31 (డీకే చాటింపు): రాష్ట్రంలో చేపట్టే రైల్వే ప్రాజెక్టుల కోసం అవసరమైన స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. రైల్వే లైన్ల విస్తరణ, డబ్లింగ్, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి ఆయా జిల్లాలలో చేపట్టాల్సి ఉన్న భూ సేకరణ ప్రక్రియ విషయమై సీ.ఎస్ సంజయ్ జాజు సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.ఎస్ ఆయా జిల్లాల వారీగా నిర్దేశిత రైల్వే ప్రాజెక్టుల కోసం అవసరమైన స్థల సేకరణకై ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి సంబంధిత కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలలో అనవసర జాప్యానికి తావు లేకుండా భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియకు సంబంధించి రైతులతో, భూ యజమానులతో సంప్రదింపులు జరుపుతూ, నష్టపరిహారం నిర్ణయంలో సానుకూల ధోరణిని అవలంభించాలని సూచించారు ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి నిజామాబాద్ శివారులో బైపాస్ లైన్ కోసం భూసేకరణ ప్రక్రియ పురోగతిలో ఉందని కలెక్టర్ భవేష్ మిశ్రా సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. నిజామాబాద్ మీదుగా కొనసాగే ముత్కేడ్ – మేడ్చల్ డబ్లింగ్ పనులకు కూడా భూసేకరణలో ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
మంగళవారం, సెప్టెంబర్,1, 2026

# చర్చలే లేని పార్లమెంటు ఎందుకు..?

సభా సమయాన్ని వృధా చేయటం అంటే ప్రజాధనాన్ని వృధా చేయడవే.. గత గురువారం తెరపడిన వర్షాకాల సమావేశాలు ఈ సత్యాన్ని మరోసారి నిర్ధారించాయి. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాల నిరసనల మధ్య సభ పలుమార్లు వాయిదా పడింది. ఎలాంటి చర్చ లేకుండానే 12 బిల్లులు ఆమోదం పొందాయి. వాటిలో 10 బిల్లులు చర్చ లేకుండానే పాస్ అయ్యాయి. రాష్ట్రాల అధికారాలను పరిమితం చేసే ముఖ్యమైన చట్టం కూడా ఆమోదం పొందింది. ఇక ప్రారంభం నుంచి సభలో కనిపించని ప్రధాని, హోమ్ మంత్రి చివరి రోజు మాత్రమే హాజరయ్యారు. వందేమాతరం ఆరు చరణాలు వినిపించిన తర్వాత స్పీకర్ సభను నిరవధికంగా వాయిదా వేశారు.. సాధారణ ముగింపు ప్రసంగం కూడా లేదు. ఇది కేవలం ఒక సమావేశం కాదు. గత పన్నెండేళ్లుగా బీజేపీ పాలనలో కొనసాగుతున్న ఒక పెద్ద రాజకీయ తంతు నమూనా. 2014 నుంచి బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం పార్లమెంట్‌ను చర్చల వేదికగా కాకుండా బిల్లులు పాస్ చేసే యంత్రంగా మార్చేసింది. పదిహేనో లోక్‌సభలో బిల్లుల్లో 71 శాతం పార్లమెంటరీ కమిటీలకు పంపబడ్డాయి. పదహారో లోక్‌సభలో అది 27 శాతానికి పడిపోయింది. పదిహేడో లోక్‌సభలో మరింత తగ్గి 16 శాతానికి చేరుకుంది. పదిహేడో లోక్‌సభలో పాస్ అయిన 172 బిల్లుల్లో 64 బిల్లులు ఒక గంట కంటే తక్కువ చర్చతోనే ఆమోదం పొందాయి.. ముప్పై ఐదు శాతం బిల్లులు గంటలోపు చర్చతోనే పాస్ అయ్యాయి. బడ్జెట్ ప్రతిపాదనల్లో 67 నుంచి 80 శాతం వరకు చర్చ లేకుండానే గిల్లోటిన్ చేయ బడ్డాయి. 2023లో మొత్తం బడ్జెట్ ఏ మాత్రం చర్చ లేకుండానే పాస్ అయింది. ఈ సంఖ్యలు కేవలం గణాంకాలు కావు.. అవి ప్రజాస్వామ్యం బలహీనపడుతున్న దిశను చూపిస్తున్నాయి. పార్లమెంటరీ కమిటీల ప్రాత ఇక్కడ కీలకం. కమిటీలు బిల్లులను వివరంగా పరిశీలిస్తాయి. నిపుణుల అభిప్రాయాలు, వివిధ వర్గాల సూచనలు, ప్రజల అభ్యంతరాలు సేకరించి సవరణలు సూచిస్తాయి. ఇది చట్టాల నాణ్యతను పెంచుతుంది. లోపాలను సరిదిద్దుతు ంది. ప్రజా ప్రయోజనాలను కాపాడుతుంది. కమిటీలకు పంపకుండా బిల్లులు పాస్ చేయడం అంటే ఈ ముఖ్యమైన దశను పక్కన పెట్టడం. గతంలో కమిటీలు సూచించిన సవరణలు చాలా బిల్లులను మెరుగుపరిచాయి. ఇప్పుడు ఆ ప్రక్రియ దాదాపు నిలిచిపోయింది. ఇది కేవలం ప్రక్రి యా లోపం కాదు.. ప్రజాస్వామ్య పర్యవేక్షణ బలహీన పడడం. రాష్ట్రాల హక్కులపై ప్రభావం మరింత ఆందోళనకరం. గనులు, ఖనిజాల సవరణ బిల్లు రాష్ట్రాల అధికారాలను పరిమితం చేస్తూ కేంద్రానికి మరిన్ని అధికారాలు ఇస్తోంది. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలు తమ సహజ వనరులపై నియంత్రణ కలిగి ఉండాలి. ఆ హక్కులను కేంద్రం తగ్గించడం సమాఖ్య సూత్రాలకు వ్యతిరేకం. చర్చ లేకుండా, కమిటీ పరిశీలన లేకుండా ఇలాంటి బిల్లులు పాస్ అవ్వడం రాష్ట్రాల స్వయంపాలనను బలహీనపరుస్తుం ది. రాష్ట్రాలు తమ అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా విధానాలు రూపొందించుకునే స్వేచ్ఛ తగ్గుతుంది. ఇది కేంద్ర-రాష్ట్ర సంబంధాల్లో ఉద్రిక్తతలు పెంచుతుంది. ప్రజలకు సమీపంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకునే అవకాశం తగ్గితే ప్రజాస్వామ్యం మరింత దూరమవుతుంది. పార్లమెంట్ అనేది ప్రజల సమస్యలు చర్చించే వేదిక. ఇక్కడ చట్టాలు రూపొందించడం మాత్రమే కాదు.. ప్రభుత్వాన్ని నిలదీయడం, విధానాలను పరిశీలించడం కూడా జరగాలి. కానీ ఇప్పుడు జరుగుతున్న ది దానికి వ్యతిరేకం. ప్రతిపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తే సభ వాయిదా పడుతుంది. వాయిదా పడినా బిల్లులు మాత్రం పాస్ అవుతాయి. మంత్రి మాత్రమే మాట్లాడి, మిగతా సభ్యులు మౌనంగా ఉండి, వాయిస్ వోట్‌తో చట్టాలు అవుతున్నాయి. ఇది చర్చ కాదు.. ఆమోదం మాత్రమే. ప్రజల డబ్బుతో నడిచే సభలో సమయం వృధా కావడం ప్రజాధనం వృధా కావడమే. ఒక సమావేశం నడపడానికి కోట్ల రూపాయలు ఖర్చవు తాయి. ఆ సమ యంలో చర్చ జరగకపోతే ఆ ఖర్చు ఎందుకు? ప్రతిపక్షాలు కూడా తమ నిరసనలను సభలో చర్చగా మార్చుకోవాల్సిన అవసరం ఉ ంది. కానీ ప్రభుత్వం తన సంఖ్యాబలంతో సభను నడిపిస్తూ చర్చను పక్కన పెట్టడం ప్రజా స్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకం. గతంలో కూడా కొన్ని బిల్లులు తొందరగా పాస్ అయ్యాయి.. కానీ ఇప్పుడు అది నియమంగా మారిపోయింది.

విలేకరులు కావలెను

రాజకీయ సంచలనాలకు ప్రతీకగా నిలిచిన

డీకే సారథ్యంలో చాటింపు
తెలంగాణ దినపత్రిక

డీకే సారథ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించండి :
సెల్ : 9603754136 - 7386287837

## జిల్లాలో 11 మంది హెడ్ కానిస్టేబుల్‌లకు
# ఎ.యస్.ఐగా ప్రమోషన్

## అభినందించిన పోలీసు కమిషనర్ సాయి చైతన్య




నిజామాబాద్ ప్రతినిధి ఆగస్టు 31 (డీకే చాటింపు): తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఆదేశానుసారముగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 11 మంది హెడ్ కానిస్టేబుల్ లకు ఎ.యస్.ఐ గా ప్రమోషన్ పొందగా ఈ రోజు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐ.పీ.ఎస్ గారిని కలవడం జరిగింది.గత కొంతకాలంగా ప్రమోషన్ గురించి ఎదురు చూస్తున్న టువంటి హెడ్ కానిస్టేబుల్ లకు ఎ.యస్.ఐ గా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారని, ఈ సందర్భంగా ప్రమోషన్ పొందినటువంటి 11 మంది ఎ.యస్.ఐ లకు పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారిలో యస్.గంగాధర్ రావు , హెడ్ కానిస్టేబుల్ 1295, నందిపేట పోలీస్ స్టేషన్, పి. రాజేశ్వర్ , హెడ్ కానిస్టేబుల్ 1362, ఉమెన్ పోలీస్ స్టేషన్ , నిజామాబాద్ పి. మోహన్ , హెడ్ కానిస్టేబుల్ 1303 , సి.సి.ఎస్, పోలీస్ స్టేషన్ నిజామాబాద్.బి.జగదీశ్వర్ , హెడ్ కానిస్టేబుల్ 1345 , పి.సి.ఆర్, నిజామాబాద్. పి.చిన్న సాయిలు , హెడ్ కానిస్టేబుల్ 1386,సి.యస్.బి నిజామాబాద్. జె.రాజశేఖర్ , హెడ్ కానిస్టేబుల్ 1280, డిచ్పల్లి పోలీస్ స్టేషన్, జి.రాజేందర్ , హెడ్ కానిస్టేబుల్ 18 , సిరికొండ పోలీస్ స్టేషన్, పి.సుదర్శన్ , హెడ్ కానిస్టేబుల్ 1323, నవీపేట్ పోలీస్ స్టేషన్, కె. డేనియల్ భాస్కర్ , హెడ్ కానిస్టేబుల్ 1368, టౌన్ వన్ పోలీస్ స్టేషన్ నిజామాబాద్. కె. సుంకన్న , హెడ్ కానిస్టేబుల్ 1394 , టౌన్ 2 పోలీస్ స్టేషన్, నిజామాస్త్రబాద్. కె. మల్లేశం , హెడ్ కానిస్టేబుల్ 1400 , వర్ని పోలీస్ స్టేషన్,లు ఏ యస్ ఐ లుగా పదోన్నతి పొందారు.

## ఘనంగా గణేష్ ఆలయ 9వ వార్షికోత్సవం వేడుకలు



క్యాతన్ పల్లి (డీకే చాటింపు): రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ సిద్ధివినాయక స్వామి ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.?ఈ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, గణపతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ (డీవైసీఎంఓ) డాక్టర్ మధుకర్ తన కుటుంబ సమేతంగా పాల్గొని హోమంలో కూర్చుని స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించారు.భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది మరియు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## విద్యార్థుల ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించండి



నిజామాబాద్ ప్రతినిధి ఆగస్టు 31 ( డీకే చాటింపు): రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులు 30 లక్షల మంది వరకు ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో కాలేజీల్లో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని కావున ప్రభుత్వం వెంటనే స్పందించి కాలేజీలకు చెల్లించాల్సిన 14 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సోమవారం నిజాంబాద్ కలెక్టరేట్ ప్రజావాణిలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలోఅదేవిధంగా బీసీ ఎస్సీ ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కాలేజీ యాజమాన్యాలతో మాట్లాడి వారికి ఇబ్బంది లేకుండా చూడాలని టీసీలు వగైరా సర్టిఫికెట్లు వెంటనే ఇచ్చే విధంగా ఒక జీవోను తీసుకురావాలని ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు కండెల సుమన్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ కోటగిరి రామా గౌడ్ లు కోరారు. వీరితో పాటు జేఏసీ సభ్యులు రమేష్ ,కిరణ్, ప్రేమ్ కుమార్, మురళి, ప్రశాంత్ ,బాలయ్య, నలిని కుమార్, గంగారాంలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో
# ఆకస్మిక తనిఖీ చేసిన బెల్లంపల్లి ఏసిపి




క్యాతన్ పల్లి (డీకే చాటింపు):రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌ను బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందుతున్న పోలీస్ సేవలను పర్యవేక్షించడంలో భాగంగా ఈ తనిఖీ నిర్వహించారు.తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఏసీపీ, పరిశు భ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. వివిధ నేరాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను క్రమబద్ధంగా ఉంచాలని ఎస్సై శ్రీధర్‌ను ఆదేశించారు.అనంతరం ఫిర్యాదుల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి అక్కడి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను చట్టపరమైనవిధానంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.స్టేషన్‌లో నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, పరిష్కారానికి పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను పరిశీలిం చిన కిరణ్ కుమార్, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరిత గతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, నమోదులను కూడా పరిశీలించారు. అనంతరం ఎస్సై, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో సమావేశమై కేసుల వివరాలను అంతర్జాలంలో నమోదు చేయడం, సంబంధిత రికార్డులను సక్రమంగా పొందుపరచడం వంటి అంశాలపై ఆరా తీశారు.మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.రమేష్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



జనగామ/పాలకుర్తి ఆగస్టు 31 డీకే చాటింపు జిల్లా ప్రతినిధి జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. సోమవారం ఈ సందర్భంగా మొత్తం 262 మంది లబ్ధిదారులకు రూ.1,05,54,100 (ఒక కోటి ఐదు లక్షల యాభై నాలుగు వేల వంద రూపాయల) విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య చికిత్స కోసం అప్పుల పాలవకుండా ఆదుకోవడమే ముఖ్యమంత్రి సహాయనిధి ప్రధాన ఉ ద్దేశమని తెలిపారు. ఖరీదైన వైద్య చికిత్స అవసరమైన కుటుంబాలకు ఈ పథకం గొప్ప భరోసాగా నిలుస్తోందని, ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి ప్రభుత్వ పథకం చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని, అర్హులైన ప్రతి బాధితుడికి సీఎం సహాయనిధి అందేలా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా ప్రత్యేకంగా దరఖాస్తులను పరిశీలించి వేగంగా మంజూరు చేయిస్తున్నామని వివరించారు.సహాయ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమ కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటు అందిందని ఆనందం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,వివిధ గ్రామాల నుంచి వచ్చిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, ఆగస్టు 31, డీకే చాటింపు:- సరూర్ నగర్ లింగోజిగూడ తపోవన్ కాలనీలోని శ్రీ దుర్గామాత ఆలయంలో శివ పంచాయతన పంచముఖ ఆంజనేయ స్వామి, గంగపతి, నాగమాత, దేవాలయ శిఖర ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గామాత దేవాలయం కమిటి చైర్మెన్ కె దీపంజి, వైస్ చైర్మన్ లు ఎం కృష్ణ, కె నరేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎ ఐలయ్య యాదవ్, జాయింట్ సెక్రటరీ సబ్దిన్ రావ్, ట్రెజరర్ రాజేందర్, విశిష్ట అతిథి ఎం భాస్కర గంగపుత్ర, బి ఆర్ ఎస్ నాయకులు ఆర్ ప్రకాష్, ప్రసాద్, దయానంద్, వరప్రసాద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు గడ్డపై పాంచజన్యం
# పూరించిన కవితక్క






నిజామాబాద్ ప్రతినిధి ఆగస్టు 31 (డీకే చాటింపు): నిజామాబాద్ (ఇందరు) నగరంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర సేన రథసారధి కల్వకుంట్ల కవిత భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. టిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ తో పాత కలెక్టర్ గ్రౌండ్ కు చేరుకున్నారు. ఇక్కడ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. మహిళలు విద్యార్థులు నిజాంబాద్ పార్లమెంటు పరిధిలోని నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వం అంతేకాకుండా బిజెపి ఎంపీ జిల్లాకు అన్యాయం చేశారని నినదించారు వ్యవసాయ ఆధారమైన జిల్లాలో షుగర్ ఫ్యాక్టరీలు మూతపడటానికి గత ప్రభుత్వాలే కారణమని వక్తలు అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే రైతే రాజుగా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామని వేదికనుండి ప్రజల మద్దతు కోరుతూ నినదించారు. ఉచిత విద్య, వైద్యం ,సామాజిక న్యాయం, ఉపాధి ,వ్యవసాయం ప్రాధాన్యతగా పనిచేస్తామని కల్వకుంట్ల కవిత శంఖం పూరించారు. ఇందూరు గడ్డ మీద టిఆర్ఎస్ జండా ఎగరవేయడం ఖాయమని మీ అందరిని చూస్తుంటే నాకు మరింత ఉత్సాహం వస్తుందని అన్నారు నేను ఈ జిల్లా బోధన్ నియోజకవర్గం నా సొంత గడ్డ అని అన్నారు. కెసిఆర్ చుట్టూ చేరి నన్నువెన్నుపోటు పొడిచారని అందులో ప్రధాన పాత్ర బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఈ సందర్భంగా దివ్యపట్టారు. హరీష్ రావు సంతోష్ రావు లను క్షమిస్తానేమో కానీ వేముల అని మాత్రం వదిలే ప్రసక్తి లేదని వేదికపై నుండి హెచ్చరించారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి ఎంఏ హలీం మైనార్టీ మహిళలను యువకులను పెద్ద ర్యాలీతో సభా వేదికకు వచ్చారు. రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి, జిల్లా మహిళా నాయకురాలు విజయలక్ష్మి, ఆర్మూర్ బోధన్ ప్రాంతాల్లోని పసుపు ,చెరుకు రైతులు పాల్గొన్నారు. బోధన్, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్ మెట్పల్లి ,జగిత్యాల, నియోజకవర్గం నాయకులు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## ఇతర పార్టీలకు చెందిన 60 మందికి పైగా యువకులు బీఆర్ఎస్‌లో చేరిక

ఎల్బీనగర్, ఆగష్టు 31( డీకే చాటింపు)ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిన యువకులు.ఎల్.బి.నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన యువ నాయకులు మణికంఠ గారు మరియు వారి మిత్రులు ఈరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ తోట మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో 60 మందికి పైగా యువకులు బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా తోట మహేష్ యాదవ్ నూతనంగా పార్టీలో చేరిన యువకులకు స్వాగతం పలుకుతూ,బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఎల్.బి. నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు చేస్తున్న కృషికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లో పూర్తి చేసుకోవడం ఒక ముఖ్యమైన మైలురాయి...ఎమ్మెల్యే గడ్డం వినోద్...

బెల్లంపల్లి (డీకే చాటింపు ) ప్రజల ఆశీర్వాదంతో ప్రజాపాలనకు 1000 రోజులు బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు.ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి మంత్రులకు, ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజాపాలన 1000 రోజులు పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ చేసి లక్షలాది మంది రైతులకు



రుణ విముక్తి కల్పించడం, రైతు భరోసా మొత్తాన్ని ఎకరానికి రూ.12 వేలకు పెంచడం, ధాన్యం కొనుగోళ్లు, సన్నవడ్లకు బోనస్ అందించడం ద్వారా రైతాంగానికి అండగా నిలుస్తున్నామని అన్నారు.

# నారాయణపేటలోకేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## -పూల బోకేను అందజేసి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్...





నారాయణపేట,(డీకే చాటింపు): కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని జిల్లా కలెక్టర్ సి.హెచ్.ప్రియాంక మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకేను అందజేసి స్వాగతం పలికారు.మంత్రి పర్యటనలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ కూడా పాల్గొన్నారు. మంత్రి పర్యటన సందర్భంగా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి

## -ప్రతి బీఎల్వో తమ పరిధిలోని కేసులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి... - నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక... -రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం... -గురుకుల బాలికల పాఠశాల,కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్...

నారాయణపేట,(డీకే చాటింపు): ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా గుర్తించిన అనామలీస్,నాన్ -లింక్డ్ కేసులను నిబంధనల ప్రకారం పరిష్కరించి, ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సి.హెచ్.ప్రియాంక సూచించారు.సోమవారం కలెక్టరేట్ వీసీ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్ ప్రక్రియ,డ్రాఫ్ట్ ఓటరు జాబితా అనంతరం గుర్తించిన కేసులపై సమీక్షించారు.జిల్లాలో మండలాల వారీగా గుర్తించిన అనామలీస్,నాన్-లింక్డ్ కేసులు,జారీ చేసిన నోటీసులు,నోటీసులు అందించిన వారి వివరాలు, పెండింగ్‌లో ఉన్న కేసుల పూర్తి సమాచారాన్ని సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత తేదీలో అవసరమైన ఆధారాలతో హాజరయ్యేలా బీఎల్వోలు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఆమోదించబడిన డాక్యుమెంట్లలో ఏదైనా ఒకదాన్ని సమర్పించినప్పుడు, సంబంధిత పత్రాలను పరిశీలించి స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.ఈ ప్రక్రియ ఉద్దేశం అర్హులైన ఓటర్లను తొలగించడం కాదని,అవసరమైన ఆధారాల ద్వారా వారి వివరాలను ధృవీకరించడమేనని కలెక్టర్ స్పష్టం చేశారు.వివాహం, వలస,కుటుంబ వివరాల్లో మార్పులు,తల్లిదండ్రుల డాక్యుమెంట్లు అందుబాటులో లేకపోవడం వంటి ప్రత్యేక కేసులను నిబంధనల మేరకు పరిశీలించాలని తెలిపారు. ఇప్పటికీ ఆన్‌లైన్‌లో లింక్ చేసుకునే అవకాశం ఉన్న నాన్-లింక్డ్ కేసులను సంబంధిత వ్యక్తులకు తెలియజేసి వెంటనే పూర్తి చేయించాలని సూచించారు. ప్రతి బీఎల్వో తమ పరిధిలోని కేసులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అవసరమైన డాక్యుమెంట్లు, కేసుల పురోగతితో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.క్లిష్టమైన కేసులను ప్రత్యేకంగా గుర్తించి,అవసరమైన సందర్భాల్లో ఉన్నతాధికారుల మార్గదర్శకాలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు,ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా,నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక కోరారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను,ఎన్నికల విభాగం అధికారిని జయసుధ, రాజకీయ పార్టీల ప్రతినిధులు సుదర్శన్ రెడ్డి,మహ్మద్ సలీం ,రాఘవ చౌదరి,రాములు,



వెంకట్రామ్ రెడ్డి,కెంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదవాలి

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని,వాటి సాధన కోసం క్రమశిక్షణతో నిత్యం సాధన చేయాలని జిల్లా కలెక్టర్ సి.హెచ్.ప్రియాంక విద్యార్థినులకు సూచించారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట గురుకుల బాలికల పాఠశాల/కళాశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి ఇంటర్మీడియట్ విద్యార్థినులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా విద్యార్థినులను ఒక్కొక్కరినీ వారి ఇష్టమైన సబ్జెక్టులు,భవిష్యత్ లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య,ఉద్యోగ అవకాశాలకు సంబంధించి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని కలెక్టర్ సూచించారు.ముఖ్యంగా నీట్ కు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో సిద్ధం కావాలని, ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి చదువుతో పాటు పునశ్చరణ,మాక్ టెస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.విద్యార్థినులు తమకు ఆసక్తి ఉన్న రంగంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి కష్టపడి పనిచేయాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.చదువులో లేదా వసతి,భోజనం,ఇతర సౌకర్యాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్యార్థినులతో కలెక్టర్ స్వయంగా ముచ్చటించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.

# ఏపీలో ఫ్రెండ్లీ పోటీ తప్పదా?

విజయవాడ, : రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా అధికారంలో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయికి వచ్చేసరికి స్థానిక సంస్థల ఎన్నికల సమీకరణాలు పూర్తిగా భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు సాధ్యమైనప్పటికీ, గ్రామ పంచాయతీ, వార్డు, ఎంపీటీసీ స్థాయిల్లో ప్రతి గ్రామంలోనూ తరతరాలుగా?రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా అధికారంలో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయికి వచ్చేసరికి స్థానిక సంస్థల ఎన్నికల సమీకరణాలు పూర్తిగా భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు సాధ్యమైనప్పటికీ, గ్రామ పంచాయతీ, వార్డు, ఎంపీటీసీ స్థాయిల్లో ప్రతి గ్రామంలోనూ తరతరాలుగా ఉన్న స్థానిక వర్గ పోరాటాలు, వ్యక్తిగత పట్టు ఈ ప్రక్రియను సంక్లిష్టం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నాయకుడూ తన సొంత ఉనికిని కాపాడుకోవాలని భావించడం వల్ల పార్టీ అధిష్ఠానాల నిర్ణయాలకు లోబడి సీట్లను త్యాగం చేయడం క్షేత్రస్థాయి కేడర్‌కు కష్టతరంగా మారుతోంది.గ్రామ రాజకీయాల్లో దశాబ్దాలుగా ఉన్న స్థానిక ఆధిపత్య పోరాటాలు కూటమి ఐక్యతకు ప్రధాన పరీక్షగా మారాయి. ఒకే పంచాయతీ లేదా వార్డులో టీడీపీ, జనసేన పార్టీల నుంచి బలమైన నాయకులు ఉండటం వల్ల, ఏ ఒక్కరికి టికెట్ ఇచ్చినా రెండో వర్గంలో తీవ్ర అసంతృప్తి చెలరేగే అవకాశం ఉంది. గ్రామాల్లో తమ ఉనికి కోల్పోతే భవిష్యత్ రాజకీయ భవితవ్యం ప్రమాదంలో పడుతుందని కింది స్థాయి నాయకులు ఆందోళన చెందుతున్నారు. అధిష్ఠానం ఒత్తిడి తెచ్చినా స్థానికంగా సర్దుబాటు కావడం అసాధ్యమని భావించే ప్రాంతాల్లో



స్వతంత్రులుగానైనా బరిలోకి దిగాలనే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది.అధికారికంగా ఒకే అభ్యర్థిని బలవంతంగా రుద్దడం కంటే స్నేహపూర్వక పోటీలు ఖాయంగా కనిపిస్తోంది. పంచాయతీ ఎన్నికలు పార్టీ చిహ్నాల ప్రాతిపదికన జరగకపోవడం కూడా క్షేత్రస్థాయి నాయకులకు తమ వ్యక్తిగత బలాన్ని నిరూపించుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. రెండు కూటమి పార్టీల నేతలు బరిలో ఉన్నప్పటికీ, ప్రచారంలో హద్దులు దాటకుండా విపక్ష వైఎస్సార్‌సీపీకి మైలేజ్ రాకుండా చూసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది.కూటమి అధిష్ఠానానికి స్థానిక సమన్వయం అతిపెద్ద పరీక్షగా నిలవనుంది. సమన్వయ కమిటీల ద్వారా సర్దుబాటు ప్రక్రియను ముందస్తుగానే పూర్తి చేయడం, నామినేటెడ్ లేదా ఇతర స్థానిక పదవుల హామీలతో అసంతృప్త నేతలను బుజ్జగించడంపై నాయకత్వం దృష్టి సారించింది. కింది స్థాయిలో ఘర్షణ వాతావరణం ఏర్పడితే అది ప్రభుత్వంపై ఉన్న సానుకూలతను ప్రభావితం చేస్తుందనే భావనతో, ప్రతి నియోజకవర్గంలో మంత్రులు, ఎమ్మెల్యేలు నేరుగా రంగంలోకి దిగి సర్దుబాటు చేసే ప్రయత్నాలు గట్టిగా చేయాల్సి ఉంది.

# స్థానిక ఎన్నికల్లో వైసిపి వారసులు..

**గుంటూరు,** : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లలో ఒకరకమైన బెంగ కనిపిస్తోంది. వారికి పార్టీ భవిష్యత్ కంటే.. తమ పిల్లల భవిష్యత్తును సెట్ చేయడమే ఒక కర్తవ్యంలా మారింది. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి చూస్తే ఏమంత బాగాలేదు. పైగా అధినేత జగన్మోహన్ రెడ్డి వైఖరి గురించి వారికి తెలియనిది కాదు. అందుకే ఎక్కువ మంది ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెడుతున్నారు. : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లలో ఒకరకమైన బెంగ కనిపిస్తోంది. వారికి పార్టీ భవిష్యత్ కంటే.. తమ పిల్లల భవిష్యత్తును సెట్ చేయడమే ఒక కర్తవ్యంలా మారింది. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి చూస్తే ఏమంత బాగాలేదు. పైగా అధినేత జగన్మోహన్ రెడ్డి వైఖరి గురించి వారికి తెలియనిది కాదు. అందుకే ఎక్కువ మంది ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెడుతున్నారు. అక్కడ పార్టీ పరిస్థితి మెరుగుపడిందా? పర్వాలేదు. లేకుంటే పార్టీని వదిలి సేఫ్ జోన్ లో తమ వారసులను నిలపాలన్న ఆలోచనతో ఉన్నట్లు కనిపిస్తోంది. 2029 ఎన్నికలు దాటితే చాలామంది ఏడుపదుల వయసు దాటుతారు. అప్పటికి తమ వారసుల రాజకీయ భవిష్యత్తు సెట్ అవుతుందా? లేదా? అనే అనుమానంతో ఉన్నారు.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతలుగా ధర్మాన బ్రదర్స్, బొత్స సత్యనారాయణ, తమ్మినేని సీతారాం లాంటి నేతలు ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లోనే తమ పిల్లలకు టికెట్లు ఇవ్వాలని ధర్మాన బ్రదర్స్ కోరారు. కానీ అందుకు జగన్ అంగీకరించలేదు. అయితే ఇప్పుడు 2029 ఎన్నికల వరకు వేచి చూసే కంటే.. స్థానిక ఎన్నికల్లోనే తమ పిల్లలను బరిలో దించాలని ధర్మాన బ్రదర్స్ చూస్తున్నట్లు తెలుస్తోంది. ధర్మాన కృష్ణ దాస్ కుమారుడిని జిల్లా పరిషత్ చైర్మన్ గాను.. ధర్మాన ప్రసాదరావు కుమారుడ్ని శ్రీకాకుళం నగరపాలక సంస్థ మేయర్ గాను రంగంలోకి దించాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో అక్కడ వచ్చే ఓట్ల ప్రభావం, ఫలితాలను అంచనా వేసుకుని 2029 ఎన్నికల నాటికి ఏదో ఒక



రాజకీయ నిర్ణయం తీసుకోవాలన్నది ధర్మాన బ్రదర్స్ ఆలోచనగా తెలుస్తోంది.శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్ష నాయకుడిగా ఉన్నారు బొత్స సత్యనారాయణ. ప్రస్తుతం ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అయినా సరే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. దానికి కారణం వారసులను రాజకీయంగా సెట్ చేయడమే. కుమార్తెతో పాటు కుమారుడు ఇద్దరూ వైద్యులే. కానీ ఇంతవరకు వారు పొలిటికల్ గా సెట్ కాలేదు. అందుకే తన కుమార్తె డాక్టర్ అనూషను జిల్లా పరిషత్ చైర్మన్ గాను.. కుమారుడు సందీప్ ను చీపురుపల్లి ఎమ్మెల్యే గారు చూడాలనుకుంటున్నారు బొత్స. ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో తన కుమార్తె పేరును జిల్లా పరిషత్ చైర్పర్సన్ పదవి కోసం జగన్ ఎదుట ప్రతిపాదన పెట్టారు. మరోవైపు తాను ఎంపీగా పోటీ చేయాలనుకుంటే తన కుమారుడికి జిల్లా పరిషత్ పదవి ఇవ్వాలని కోరుతున్నారు తమ్మినేని. అయితే ఈ సీనియర్లంతా అంతిమంగా ఒకటే ఆలోచన చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ ఓట్లు, గ్రాఫ్ పెరిగితే పరవాలేదు.. లేకుంటే మాత్రం పార్టీ నుంచి బయటకు వెళ్ళిపోవడమనే నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# రోడ్ల మీద గ్రీన్ ఈవీ బస్సు



తిరుపతి, : ఏపీఎస్ఆర్టీసీ కన్వెర్షన్ ఏసీ ఇంద్ర బస్సు రోడ్డెక్కింది. పుణెకు చెందిన కల్యాణి పవర్‌ట్రైన్ లిమిటెడ్ సంస్థ పాత సూపర్ లగ్జరీ బస్సును విజయవాడలోని వర్క్‌షాప్‌లో విద్యుత్ బస్సుగా మార్చింది. విజయవాడతో పాటుగా తిరుపతిలో పలు దశల్లో ట్రయల్ రన్ నిర్వహించారు.. తాజాగా ఈ గ్రీన్ ఇంద్ర ఏసీ విద్యుత్ బస్సును తిరుపతి నుంచి కాణిపాకానికి నడిపింది.ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలవుతోంది.. దీంతో బస్సుల్లో ఆక్యుపెన్సీ పెరిగింది. ఈ కారణంగా అదనంగా బస్సులు అవసరమయ్యాయి.. కేంద్రం సహకారంతో రాష్ట్రానికి విద్యుత్ బస్సులు విడతలవారీగా వస్తున్నాయి. కొత్త బస్సులతో పాటుగా ఏపీఎస్ఆర్టీసీ మరో వినూత్నమైన ఆలోచన చేసింది.. పాత బస్సుల్ని ఏసీ ఈవీ బస్సులుగా మారుస్తోంది. పాత సూపర్‌లగ్జరీ బస్సును పుణెకు చెందిన కల్యాణి పవర్‌ట్రైన్ లిమిటెడ్ సంస్థ తక్కువ ఖర్చుతో రెట్రోఫిట్మెంట్ ద్వారా గ్రీన్ ఇంద్ర ఏసీ విద్యుత్ బస్సుగా మార్చేశారు. ఈ బస్సును తిరుపతి నుంచి కాణిపాకానికి అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ విద్యుత్ బస్సు రెండు నెలల క్రితం విజయవాడ నుంచి తిరువతికి తీసుకొచ్చారు. అనంతరం బస్సుకు సంబంధించిన రిజిస్ట్రేషన్, రోడ్డు కన్వెర్షన్ సహా అవసరమైన అనుమతులు తీసుకున్నారు. జులై 24న ఈ బస్సును తిరుపతి నుంచి కాణిపాకం ట్రయల్ రన్ నిర్వహించారు.. ఆ తర్వాత బస్సును రెగ్యులర్ సర్వీసుగా ప్రారంభించాలని భావించారు. కానీ ప్రారంభోత్సవం వాయిదా పడుతూ వస్తోంది.. దీంతో ఆర్టీసీ అధికారులు ఈ బస్సు డిపోలో ఖాళీగా ఉంటుందని గమనించారు. ఇలా ఖాళీగా ఉంచే బదులు ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొస్తే మంచిదని భావించారు.ఈ నెల 16న కాణిపాకానికి ఈ బస్సు రెండు ట్రిప్పులు నడిచింది.. ఆ సమయంలో కొన్ని లోపాలు గుర్తించారు. ఈ నెల 17న ఈ బస్సును గ్యారేజీకి తీసుకెళ్లి లోపాలను సరిచేశారు. ఈ విద్యుత్ బస్సు మంగళవారం రోజు తిరుపతి నుంచి కాణిపాకానికి 22మంది ప్రయాణికులతో బయలుదేరి వెళ్లింది. అనంతరం కాణిపాక నుంచి చిత్తూరు వెళ్లి అక్కడ అవసరమైన కొన్ని తనిఖీలు చేసిన తర్వాత మళ్లీ 20మంది ప్రయాణికులతో తిరుపతి చేరుకుంది. మొత్తం మీద ఏపీఎస్ఆర్టీసీ చేసిన ప్రయోగం విజయవంతం అయ్యింది. గ్రీన్ ఇంద్ర ఏసీ బస్సు అందరిని ఆకట్టుకుంటోంది.పాత సూపర్ లగ్జరీ బస్సును విజయవాడలోని వర్క్‌షాప్‌కు తరలించి విద్యుత్ బస్సుకు అవసరమైన మార్పులు చేశారు. రూ.90 లక్షలతో గ్రీన్ ఇంద్ర బస్సుగా మార్చారు. విజయవాడలోనే అవసరమైనన అన్ని ట్రయల్ రన్స్ నిర్వహించారు. అనంతరం ఈ ఏడాది జూన్ నెలలో ఈ బస్సును విజయవాడ నుంచి తిరుపతికి పంపించి ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ బస్సు గంటన్నరలోనే ఛార్జ్ అవుతుంది..

# టెంపుల్స్ కు అనుసంధాన రోడ్లు



నెల్లూరు, : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో.. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలకు రోడ్ల అనుసంధాన ప్రక్రియ వేగంగా జరుగుతోంది. రాష్ట్రంలోని100కుపైగా ప్రధాన క్షేత్రాలకు గ్రామీణ రోడ్ల అనుసంధానం చేపడుతున్నారు. రూ.120 కోట్లతో 205 కిలోమీటర్ల పొడుగున ప్రధాన ఆలయాలకు అనుసంధాన రహదారులు నిర్మిస్తున్నారు. ఐ.ఎస్.జగన్నాథపురం, అహోబిలం వంటి క్షేత్రాలకు గ్రామీణ రహదారులను అనుసంధానిస్తు?న్నారు. వీటిలో 40 శాతం రోడ్లు ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకున్నాయి.ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పలు దేవాలయాలకు రహదారుల నిర్మాణం జరుగుతోంది. క్షేత్రస్థాయి పర్యటనల సమయంలో సరైన రహదారి సౌకర్యం లేని దేవాలయాలను ఆయన గుర్తించారు. కొన్ని ఆలయాల దుస్థితిని ప్రజలు వినతపత్రాల రూపంలో పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో దేవుని దర్శనానికి వెళ్లే దారి లేక భక్తులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని పవన్ కళ్యాణ్ సంకల్పించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా వందకు పైగా ప్రధాన క్షేత్రాలను 205 కిలోమీటర్ల పొడుగున రోడ్లతో అనుసంధానించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సాస్కి నిధులతో వీటి నిర్మాణం చేపడుతున్నారు.శ్రీసత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తి అనుసంధాన రోడ్ల నిర్మాణానికి పవన్ కళ్యాణ్ రూ.30 కోట్లు కేటాయించారు. ఈ పనులు అత్యంత వేగంగా పూర్తి చేసేలా ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు.. రూ. 120 కోట్ల వ్యయంతో రహదారులు నిర్మిస్తు?న్నారు. వీటిలో ఇప్పటికే 26 శాతం నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభం కోసం సిద్ధంగా ఉన్నాయి. మరో 40 శాతం రహదారులు యాభైశాతం పనులు పూర్తి చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.అంతర్వేది, అహోబిలం, మదనపల్లి గట్టు వెంకటరమణ స్వామి ఆలయం,దేవరాయ నల్లగంగమ్మ ఆలయం, పుడియగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రం ఘాట్ రోడ్డు, సత్యవేడు నియోజకవర్గం పరిధిలోని సింగిరికోన, సోమేశ్వరం తలుపులమ్మలోవ మార్గం, ఐ.ఎస్ జగన్నాథపురం ఘాట్ రోడ్లు నిర్మాణం పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో త్వరలోనే పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా వీటిని ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సాస్కి నిధులతో చేపట్టిన వివిధ రహదారుల పనులు వివిధ స్థాయిల్లో పురోగతిలో ఉన్నాయి. శ్రీ సత్యసాయి జిల్లాలో దాదాపు 72 కిలోమీటర్ల రోడ్లు సైతం వివిధ దశల్లో సనులు కొనసాగుతున్నాయి.పుణ్య క్షేత్రాలకు వెళ్ళే రోడ్ల నాణ్యతా ప్రమాణాల విషయంలో శ్రద్ధ వహించాలని పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ శాఖ నిర్మించే రోడ్లు భక్తులకు సుదీర్ఘ కాలం ఉపయోగపడాలని సూచించారు. క్షేత్ర స్థాయి పర్యటనల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఆలయాల రోడ్ల నాణ్యతను స్వయంగా పరిశీలించి, భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

# అక్రమ నిర్మాణాల సాజిద్..?

**హైదరాబాద్ :** హైదరాబాద్ గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడంతస్తుల భవనం కూలి ఇద్దరు కార్మికులు మృతి చెందిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ప్రమాదం అనంతరం బిల్డర్ సయ్యద్ సాజిద్ నిర్మాణాలపై పలు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. చిన్న స్థలాల్లో అనుమతులకు మించి బహుళ అంతస్తుల భవనాలు, హాస్టళ్లు నిర్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి. పార్కు స్థలాన్ని ఆక్రమించి మరో నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. సాజిద్ నిర్మాణ అనుమతులు, నిబంధనల ఉల్లంఘనలు, అధికారుల పాత్రపై అధికారులు దృష్టి సారించారు. హైదరాబాద్ గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడంతస్తుల భవనం కుప్పకూలిఇద్దరు కార్మికులు మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. నాలా పక్కన కేవలం 48 గజాల స్థలంలో నిర్మిస్తున్న ఈ భవనం ఒక్కసారిగా కూలిపోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. శిథిలాల కింద చిక్కుకున్న ఇద్దరు కార్మికుల మృతదేహాలను రెస్క్యూ సిబ్బంది వెలికితీశారు. మృతులను మధ్యప్రదేశ్‌కు చెందిన టైల్స్ కార్మికులు ఉమేశ్ కారే , మోపత్‌గా గుర్తించారు. ప్రమాదం అనంతరం భవనం నిర్మాణం, అనుమతులపై అధికారులు దృష్టి సారించారు. ఈ క్రమంలో బిల్డర్ సయ్యద్ సాజిద్‌కు సంబంధించి పలు సంచలన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. సాజిద్ నిర్మించిన పలు భవనాలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. చిన్న స్థలాల్లో అనుమతులకు మించి అంతస్తులు నిర్మించి వాటిని హాస్టళ్లుగా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సాజిద్ గతంలో తన తండ్రి వద్ద కారు మెకానిక్‌గా పనిచేసిన తర్వాత రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగంలోకి వచ్చినట్లు సమాచారం. నాలుగేళ్లుగా భూవివాదాలు, నిర్మాణాలపై దృష్టి పెట్టి భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజాప్రతినిధులు, కొందరు అధికారులు, కబ్జాదారులతో కలిసి భూములను తక్కువ ధరలకు సొంతం చేసుకుని, వాటిపై బహుళ అంతస్తుల భవనాలు నిర్మించి విక్రయించినట్లు ఫిర్యాదులు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. మూడేళ్లలో సాజిద్ ఐదు బహుళ అంతస్తుల భవనాలను నిర్మించినట్లు సమాచారం.



ప్రస్తుతం మరో రెండు ప్రాంతాల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. అంజయ్యనగర్‌లో ప్రమాదం జరిగిన సమయంలోనే సమీపంలోని మరో భవనంలో ఆరో అంతస్తు స్లాబ్ పనులు కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సాజిద్ కాలనీకి చెందిన పార్కు స్థలాన్ని ఆక్రమించి అక్కడ కూడా ఏడంతస్తుల భవనం నిర్మిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఇంటిని విక్రయించడం ద్వారా వచ్చిన డబ్బుతో నిర్మాణ రంగంలోకి ప్రవేశించినట్లు సమాచారం. అనంతరం సరైన ఇంజినీరింగ్ ప్రణాళికలు లేకుండానే కాంట్రాక్టులు తీసుకుని హాస్టళ్లు, బహుళ అంతస్తుల భవనాలు నిర్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోలేదనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అధికారులకు లంచాలు ఇచ్చి అనుమతులకు మించి నిర్మాణాలు చేపట్టినట్లు ఫిర్యాదులు ఉన్నాయని తెలుస్తోంది. అయితే ఈ ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి. ప్రమాదంపై పోలీసు, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, హైడ్రా అధికారులు సమన్వయంతో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు సహకరించినట్లు తేలితే సంబంధిత అధికారులపైనా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిర్మాణ అనుమతులు, భవన భద్రత, నిబంధనల అమలుపై కఠిన పర్యవేక్షణ అవసరమని స్థానికులు అంటున్నారు.

# అంజయ్యనగర్ భవన కూల్చివేత కేసులో బిల్డర్ అరెస్ట్

గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఉ+7 అంతస్తుల భవనం కూలిన ఘటనలో పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి బిల్డర్ సయ్యద్ సాజిద్ (39)ను రాత్రి రాయదుర్గం పోలీసులు షంషాబాద్‌లో అరెస్ట్ చేశారు. దేశం విడిచి పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ఆగస్టు 22న మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో అంజయ్యనగర్‌లోని ప్లాట్ నంబర్ 113/131/1, సర్వే నంబర్ 135లో నిర్మాణంలో ఉన్న ఉ+6 భవనం ఒక్కసారిగా కుప్పకూలిన సంగతి తెలిసిందే. శిథిలాల కింద చిక్కుకుని మధ్యప్రదేశ్‌కు చెందిన టైల్స్ కార్మికులు ఉమేష్ ఖరే (45), మోహపాల్ భలావి (46) మృతి చెందారు. భవనం కూలడంతో పక్కనే ఉన్న జయదర్శిని రెసిడెన్సీ సి-బ్లాక్ కూడా దెబ్బతింది. ఈ ఘటనలో 75 ఏళ్ల కె.వి. రమణారెడ్డితో పాటు మరికొందరికి గాయాలయ్యాయి. అనుమతులు లేకుండానే నిర్మాణం? ఘటనపై జయదర్శిని రెసిడెన్సీకి చెందిన తక్కల వెంకట్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 945/2026, ఃఔా సెక్షన్ 105, 3(5) కింద కేసు నమోదు చేశారు. పోలీసుల దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. భవన నిర్మాణానికి సంబంధించి మున్సిపల్ అధికారుల నుంచి అవసరమైన అనుమతులు తీసుకోలేదని, తప్పనిసరి సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించలేదని, పక్కనే ఉన్న నాలాను ఆక్రమిస్తూ నిర్మాణం చేపట్టారని, నాసిరకం నిర్మాణ సామగ్రిని ఉపయోగించినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు తెలిపారు. భవన నిర్మాణాన్ని బిల్డర్ సయ్యద్ సజీద్ అలియాస్ సయ్యద్ సాజిద్ చేపట్టగా, కాంట్రాక్టర్‌గా ఖాజా మొయినుద్దీన్ అలియాస్ మహమ్మద్ ఖాజా మియా వ్యవహరించినట్లు పోలీసులు పేర్కొన్నారు. కాంట్రాక్టర్ పరారీప్రధాన నిందితుడైన బిల్డర్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా, సహ నిందితుడు, కాంట్రాక్టర్ ఖాజా మొయినుద్దీన్ పరారీలో ఉన్నాడు. అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ రెడ్డి, కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్,
ఆదేశాల మేరకు, మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ పర్యవేక్షణలో రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ టి. భూపతి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలకు ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి, అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. అయితే ఈ కేసులో కీలక ప్రశ్నలు ఇంకా మిగిలే ఉన్నాయి. భవన నిర్మాణానికి అనుమతులు లేకపోతే ఇంత భారీ నిర్మాణం ఎలా కొనసాగింది? సెట్‌బ్యాక్‌లు, నాలా ఆక్రమణ, నిర్మాణ నాణ్యతపై సంబంధిత అధికారులు ముందుగానే ఎందుకు చర్యలు తీసుకోలేదు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# ఎన్నికల బరిలో జనసేన



హైదరాబాద్, : తెలంగాణలో ఎన్నికలకు జనసేన ముందుగానే సిద్ధమైంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ గడల శ్రీనివాసరావును ప్రకటించింది. గతంలో వైద్య, ఆరోగ్యశాఖలో ఉన్నతస్థాయి బాధ్యతలు నిర్వహించిన గడల శ్రీనివాసరావు.. ప్రస్తుతం జనసేన రాష్ట్ర నాయకుడిగా, అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. పట్టభద్రులు, ఉద్యోగులు, యువత, విద్యావంతులు, మేధావుల సమస్యలను శాసన మండలిలో బలంగా వినిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణలో జరిగే ఎన్నికలకు పోటీ చేస్తామని ఇప్పటికే ప్రకటించిన జనసేన పార్టీ అధ్యక్షుడుపవన్ కళ్యాణ్.. ఆ దిశగా ముందస్తుగా అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే త్వరలోనే జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై జనసేన పార్టీ ఫోకస్ పెంచింది. ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే అభ్యర్థిని ప్రకటించి రాజకీయంగా ముందడుగు వేసింది. ఉమ్మడి ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి డాక్టర్ గడల శ్రీనివాసరావును తమ అభ్యర్థిగా జనసేన పార్టీ తాజాగా ప్రకటించింది. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆమోదంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జనసేన ఇప్పటినుంచే కార్యాచరణ ప్రారంభించినట్లు అర్థమవుతోంది. ఇతర ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్న సమయంలోనే జనసేన తమ అభ్యర్థిని ప్రకటించడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముందస్తు ప్రకటనతో ప్రచారం, పట్టభద్ర ఓటర్లతో సంబంధాలు, పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై ఎక్కువ సమయం కేటాయించే అవకాశం పార్టీకి లభించనుంది. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్.. డాక్టర్ గడల శ్రీనివాసరావు పేరును పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు పార్టీ తెలిపింది. ఆయన అభ్యర్థిత్వానికి పవన్ కళ్యాణ్ సుముఖత వ్యక్తం చేయడంతో అధికారికంగా పేరును ప్రకటించినట్లు వెల్లడించింది. డాక్టర్ గడల శ్రీనివాసరావు గతంలో వైద్య, ఆరోగ్యశాఖలో ఉన్నతస్థాయి బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణవ్యాప్తంగా వైద్య, ఆరోగ్య రంగంలో సేవలందించిన అనుభవం ఆయనకు ఉంది. ప్రస్తుతం జనసేన రాష్ట్ర నాయకుడిగా, అధికార ప్రతినిధిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ సమన్వయకర్తగా బాధ్యతలను గడల శ్రీనివాసరావు నిర్వహిస్తున్నారు. పట్టభద్రులు, ఉద్యోగులు, యువత, విద్యావంతులు, మేధావులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనమండలి వేదికగా బలంగా వినిపిస్తానని గడల శ్రీనివాసరావు తెలిపారు. తనను అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు పవన్ కళ్యాణ్‌తో పాటు రామ్ తాళ్లూరి, శంకర్ గౌడ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పరిధిలోని పట్టభద్రులు, ఉద్యోగులు, యువత, ఉన్నత విద్యావంతులు, మేధావుల మద్దతు కూడగట్టడంపై జనసేన పార్టీ దృష్టి పెట్టనుంది. ఈ ఎన్నికల్లో గెలిచి తెలంగాణలో తమ రాజకీయ బలాన్ని మరింత పెంచుకోవాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. తనకు పట్టభద్రులు మద్దతు ఇస్తే ఎమ్మెల్సీగా ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని గడల శ్రీనివాసరావు చెప్పారు. 3 ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు తనకు ఆశీస్సులు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికలకు ముందుగానే అభ్యర్థిని ప్రకటించిన జనసేన.. ఇక ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయి ప్రచారం, పట్టభద్రులతో సమావేశాలు, పార్టీ శ్రేణుల సమన్వయంపై దృష్టి పెట్టే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో గెలిచి తెలంగాణలో తమ రాజకీయ బలాన్ని మరింత పెంచుకోవాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. తనకు పట్టభద్రులు మద్దతు ఇస్తే ఎమ్మెల్సీగా ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని గడల శ్రీనివాసరావు చెప్పారు. 3 ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు తనకు ఆశీస్సులు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికలకు ముందుగానే అభ్యర్థిని ప్రకటించిన జనసేన.. ఇక ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయి ప్రచారం, పట్టభద్రులతో సమావేశాలు, పార్టీ శ్రేణుల సమన్వయంపై దృష్టి పెట్టే అవకాశం ఉంది. దీంతో ఉమ్మడి ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో జనసేన ప్రవేశం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.

# ఈడీ దూకుడు దేనికి సంకేతం!

హైదరాబాద్, : ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పలు సంచలనాత్మక కేసుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హఠాత్తుగా కొత్త వేగం ప్రదర్శిస్తోంది. ల గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రూ. 195 కోట్లకు పైగా విలువైన మద్యం రవాణా స్కామ్‌లో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్‌ను అరెస్టు చేయడం, ఫ్రైడ్‌న్యూకాన్ లాంటి సంస్థల చుట్టూ ఉచ్చు బిగించడం ఒక ఎత్తైతే.. ఏళ్ల తరబడి మూలనపడి ఉందనుకున్న మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మనీ ట్రయల్ కోణాన్ని వెలికితీస్తూ ఈడీ సోదాలు నిర్వహించడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. వైఎస్ అవినాష్ రెడ్డి ఇంట్లో సోదాలు చేసి నగదుతో పాటు రెండు డిపాజిట్ లాకర్లను స్వాధీనం చేసుకోవడం ఈ కేసును కేవలం హత్యకేసుగానే కాక ఫైనాన్షియల్ క్రైమ్ గా మార్చేశాయి. అసలు ఏపీ కేంద్రంగా ఈడీ ఈ స్థాయి ఆర్థిక ఉగ్రవాద వేట ఎందుకు వేగవంతం చేసింది? దీని వెనుక ఉన్న అసలైన సంకేతాలేంటి? మొదటి కోణంలో చూస్తే.. ఇది వ్యవస్థాగతంగా సాగుతున్న మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద నమోదైన సాధారణ కేసు . సీబీఐ, రాష్ట్ర విజిలెన్స్ నమోదు చేసిన షెడ్యూల్డ్ నేరాల ప్రాతిపదికన ఈడీ రంగంలోకి దిగడం సాధారణమే. అయినప్పటికీ.. ఫాలో ది మనీ సూత్రాన్ని ఈడీ పక్కాగా అమలు చేస్తోంది. వివేకా హత్య కేసులో రూ. 40 కోట్ల సుపారీ చేతులు మారిందనే ఆరోపణలు, మద్యం రవాణా టెండర్లలో స్థానిక సిండికేట్లకు కట్టబెట్టి కిలోమీటరుకు 13 ఉండే ఛార్జీని 35కి పెంచి ఖజానాకు నష్టం చేకూర్చారనే వ్యవహారాలు సాధారణ నేరాలు కావు. అక్రమ మార్గాల్లో సమకూరిన నేరపూరిత ఆదాయం రాజకీయ, వ్యాపార సామ్రాజ్యాల్లోకి హవా లావాదేవీలుగా, డిజిటల్ నెట్‌వర్క్‌లుగా ఎలా మళ్లిందో ఆధారాలతో సహా సేకరించేందుకు ఈడీ విచారణను నిశితంగా చేపట్టింది. ఏపీలో ప్రభుత్వం మారిన తర్వాత, గత ప్రభుత్వ హయాంలో జరిగిన పలు అక్రమాలపై కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రాథమిక విచారణల నివేదికలు,
సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా కేంద్ర దర్యాప్తు సంస్థలకు స్పష్టమైన డాక్యుమెంటెడ్ ఆధారాలు' లభించాయి. లీగల్ వ్యూహంతో ముందుకు వెళుతూ కోర్టులలో నిలబడే పక్కా డిజిటల్, ఫైనాన్షియల్ ఆడిటింగ్ ప్రాతిపదికన నోటీసులు, సమన్లు జారీ చేస్తోంది. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు సంబంధించి
వారానికో సంచలనాత్మక అప్‌డేట్ రావడం ఖాయంగా కనిపిస్తోంది. హత్య కేసులైనా, ప్రభుత్వ శాఖల టెండర్లయినా.. అక్రమ సంపాదన ఎక్కడ దాగి ఉన్నా లాకర్లు తెరవాల్సిందేనన్న సందేశాన్ని కేంద్ర సంస్థలు స్పష్టం చేశాయి. రాబోయే కాలంలో తెరుచుకోబోయే ఆ రెండు లాకర్లు', సీజ్ చేసిన డిజిటల్ సాక్ష్యాలు ఏపీ రాజకీయాల్లో ఎవరెవరి భవితవ్యాన్ని తిరగరాస్తాయో తేలాల్సి ఉంది.

# 22ఏ భూ బధితులతో హరీష్ రావు ముఖాముఖీ



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం వెంటనే 22జీ జీవోను రద్దు చేయాలని లేదంటే అసెంబ్లీని నడవనీయమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బోడుప్పల్ లోని తిరుమల మిడోస్ కాలనీలో 22ఏ భూ బధితులతో హరీష్ రావు ముఖాముఖీ నిర్వహించారు. హరీష్ రావు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు ఈ జీవో వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కమిషన్ల కోసమే ఈ జీవోను ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలోకి తీసుకొచ్చిందని అన్నారు. పిల్లల చదువుల కోసం, ఆడ పిల్లల పెళ్లిళ్ల కోసం ఇల్లు, ఫ్లాట్ అమ్ముకోవాలంటే అమ్మ లేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ ప్రభుత్వం 30% కమిషన్లు కోసమే ఈ జీవుని తీసుకొచ్చి దండుకుంటుందని అన్నారు. రాత్రికి రాత్రే భూభారతి పోర్టల్ ను వెబ్సైట్లో నుండి తీసేసారని మొత్తం హైదరాబాదుని భూభారతి పోర్టల్ లో లేకుండా చేశారు. విలువైన ప్రభుత్వ భూములు మాయం అవుతాయేమోనని ప్రజల అనుమానం. సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వమే కొత్త సమస్యలను సృష్టిస్తుందని అన్నారు. వెంటనే 22ఏ సమస్యను పరిష్కరించాలని లేకపోతే ప్రజలే రోడ్లపైకి వచ్చి బుద్ధి చెబుతారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల లోపు 22 ఏ సమస్యను పరిష్కరించాలని, లేదంటే అసెంబ్లీని నడవనీయమని హరీష్ రావు హెచ్చరించారు.

# పేరు గొప్ప... ఊరు దిబ్బ
# 150 టాప్ కంపెనీలకు నోటీసులు

హైదరాబాద్, : దేశంలోని ఫుడ్ కంపెనీలు, రెస్టారెంట్లు, హోటల్స్ కనీసం నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. ఇటీవల కొద్ది రోజులుగా దీనిపై ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ ఫోకస్ పెట్టింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో మెరుపు తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వాటిపై చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో పలు దిగ్గజ కంపెనీలకు కొద్ది నెలల్లోనే 150 కిపైగా నోటీసులు జారీచేసినట్టు ఎఫ్ఎస్ఎస్ఏఐ తాజాగా వివరాలను ప్రకటించింది. వీటిలో ఈ కామర్స్ కంపెనీలు కూడా ఉన్నాయి. వినియోదారులను ఆకట్టుకోడానికి మోసపూరిత ప్రకటనలు, తప్పుడు వాదనలు, లేబెలింగ్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతోన్న పలు సంస్థలపై భారత ఆహార భద్రత, ప్రమాణాల అధికార సంస్థ కఠిన చర్యలు చేపట్టింది. నెస్లే ఇండియా, పెప్సికో, కోకా-కోలా వంటి ప్రముఖ దిగ్గజాలు సహా పలు కంపెనీలకు గత కొన్ని నెలల్లో 150కి పైగా నోటీసులు జారీ చేసినట్లు తాజాగా ప్రకటించింది. నెస్లే, పెప్సికో, అబాట్ ఇండియా, రెడ్ బుల్, డానోన్, మోండెలెజ్ (డైరీ మిల్క్), కోకా-కోలా, దయాజియో, ఫెర్రెరో ఇండియా వంటి బడా సంస్థలకు ఈూాంఎ నోటీసులు ఇచ్చింది. కేఎఫ్‌సీ (మెక్‌డొనాల్డ్స్, పిజ్జా హట్, డోమినోస్, కాఫీ డే వంటి ప్రముఖ ఫుడ్ సర్వీస్ సంస్థలకు 30కి పైగా నోటీసులు ఇచ్చారు. అంతేకాకుండా నిబంధనలు పాటించని డోమినోస్‌కు చెందిన 5 లైసెన్స్‌లను రద్దు చేశారు. ఆహార భద్రతా ప్రమాణాలు ఉల్లంఘించినందుకు గాను ఓ అమెజాన్ వేర్‌హౌస్ లైసెన్స్‌ను అధికారులు రద్దు చేశారు. ఈ కామర్స్ కంపెనీలు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లకు 12 నోటీసులు జారీచేసింది. ఎనర్జీ డ్రింక్స్ తయారీ సంస్థలు (మోన్‌స్టర్, హెల్), ఆల్కహాలిక్ పానీయ సంస్థలపై కూడా దాడులు చేసి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. నోటీసులు అందుకున్న తర్వాత అనేక కంపెనీలు తమ ప్రకటనలు, లేబెలింగ్‌లలో సరిదిద్దుకునే చర్యలు ప్రారంభించాయని వెల్లడించింది. ఇటీవల దేశవ్యాప్తంగా పలు మెట్రో సిటీలు సహా అనేక నగరాల్లో ఎఫ్ఎస్ఎస్ఏఐ నేతృత్వంలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఫైవ్‌స్టార్ హోటల్స్, బడా రెస్టారెంట్లలో అపరిశుభ్ర పరిస్థితులకు కళ్లకు కడుతున్నాయి. వందలాది కిలోల కుళ్లిపోయిన మాంసం, పాడైపోయిన ఆహార పదార్థాలు చూసి అధికారులే విస్తుపోతున్నారు. ఇటీవల బెంగళూరులోని కర్ణాటక అసెంబ్లీలో ఎమ్మెల్యే క్యాంటీన్లలో గడువు ముగిసిన సరుకులను గుర్తించిన సంగతి తెలిసిందే. అక్కడ ప్రముఖ ఫైవ్ స్టార్ హోటల్స్ కస్టమర్లకు అందించే ఆహారంలో కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని వెల్లడయ్యింది. దిగ్గజాలుగా చెలామణి అవుతోన్న ఆహార ఉత్పత్తి సంస్థలదే అదే దారి.

# జిల్లా కేంద్రాల్లోనే 90 శాతం వైద్య చికిత్సలు

## - ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేస్తున్నాం - ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ -మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి

నారాయణఖేడ్: ఈ పర్యటనలో నారాయణఖేడ్ పట్టణంలో ఆధునికంగా ఏర్పాటుచేసిన బాలాజీ అనురాధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహ స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను మంత్రి పరిశీలించారు. నారాయణఖేడ్ ప్రాంత ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన ఆసుపత్రి నిర్వాహకులను మంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు జిల్లా స్థాయిలోనే 90 శాతం వైద్య చికిత్సలకు సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆసుపత్రులను, ప్రజా వైద్య, ఆరోగ్య సేవలను బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న సేవలకు ప్రజల్లో ఆదరణ పెరుగుతుంద న్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ హరిణి, ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ పట్లోళ్ల అనురాగ్ రెడ్డి, డాక్టర్ కే శ్రీధర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కొండాకు బైబై...తప్పదా?



వరంగల్, : కూతురు చేసిన వ్యాఖ్యలతో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తన పదవికి ఎసరు తెచ్చుకున్నారు. ఇప్పటికే పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ క్లారిటీ ఇచ్చేశారు. గతంలో తాను సురేఖను కాపాడానని .. ఇప్పుడు ఆ అవకాశం లేదని క్లారిటీ ఇచ్చారు. పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే ఎవరికైనా సరే ఇటువంటి పరిణామాలు ఎదురవుతాయని పేర్కొన్నారు. అనిరుద్ రెడ్డి.. రాజగోపాల్ రెడ్డి పరోక్షంగా మాట్లాడారని.. వారు నేరుగా ముఖ్యమంత్రి మీద ఆరోపణలు చేయలేదని మహేష్ కుమార్ గౌడ్ క్లారిటీ ఇచ్చారుకొండా సురేఖ భర్త మురళి భట్టి విక్రమార్కను కలవడానికి ప్రయత్నించారు. అయితే విక్రమార్క ఆయనకు అవకాశం ఇవ్వలేదు. దీనికి తోడు మంత్రులు అడ్లూరి లక్ష్మణ్.. ఇతర ఎమ్మెల్యేలు సురేఖ మీద తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేవూరి ప్రకాష్ రెడ్డి అయితే ఏకంగా సురేఖ కూతుర్ని ఉద్దేశించి పిల్ల కాకి.. అని సంబోధించారు. ఈ ప్రకారం చూసుకుంటే కొండా సురేఖ పదవి ఊడిపోయే ప్రమాదం కనిపిస్తోంది.కొండ సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలు ఏకంగా ముఖ్యమంత్రిని ఉద్దేశించి కావడం.. అది కూడా ఆమె తీవ్రస్థాయిలో ముఖ్యమంత్రి నెత్తికి కళ్ళు ఎక్కాయని వ్యాఖ్యానించడం కలకలం రేపింది. సాధారణంగా ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని అంత దారుణంగా విమర్శించకూడదు. అలా మాట్లాడితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయి. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం అధికంగా ఉంటుంది కాబట్టి.. కొండా సురేఖ ఇంకా పదవిలో ఉండగలుగుతున్నారు. ఒకవేళ భారత రాష్ట్ర సమితి లేదా భారతీయ జనతా పార్టీలో అయితే పరిణామం వేరే విధంగా ఉండేదని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు.కొండా సురేఖ కుమార్తె మాట్లాడిన మాటలు కాంగ్రెస్ అధిష్టానం వరకు కూడా వెళ్లాయని.. ఈ సమయంలో సరైన క్రమశిక్షణ చర్యలు పాటించకపోతే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని ఇప్పటికే వేగులు అధిష్టానానికి చెప్పినట్టు తెలుస్తోంది. అందువల్లే మహేష్ కుమార్ గౌడ్ అధిష్టానం వైఖరిని తన మాటగా చెప్పారని.. సురేఖ పదవి కోల్పోవడం ఖాయమని తెలుస్తోంది.ఇటీవల కొండా సురేఖ మాజీ వ్యక్తిగత కార్యదర్శి సుమంత్ మీద ప్రభుత్వం కేసులు పెట్టింది. ఒక కాంట్రాక్టర్ విషయంలో సుమంత్ ఇష్టానుసారంగా వ్యవహరించారు. ఇనుప రాడ్డుతో ఆయనను కొట్టారు. ఈ వ్యవహారంలో కాంట్రాక్టర్ ఫిర్యాదు మేరకు సుమంత్ మీద కేసు నమోదయింది. గతంలో సుమంత్ కోసం ఏకంగా సురేఖ కుమార్తె రంగంలోకి దిగింది. డబ్బుల వసూళ్లకు సంబంధించి సుమంత్ తమను ఇబ్బంది పడుతున్నారని సిమెంట్ కంపెనీల యజమానులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీంతో సుమంత్ ను విధుల నుంచి ప్రభుత్వం తొలగించింది. అతడిని అరెస్ట్ చేయడానికి ప్రయత్నిస్తే హోండా సురేఖ కుమార్తె అడ్డుకుంది.అప్పట్లోనే సురేఖ కుమార్తె రచ్చ రచ్చ చేసింది. చివరికి అప్పట్లో ప్రభుత్వం ఉన్న కొంత మంది మీద ఆమె ఆరోపణలు చేసింది. వాస్తవానికి అప్పట్లోనే ఆమె పదవి పోతుందని ప్రచారం జరిగింది.. దానికంటే ముందు సినీ నటుడు నాగార్జున కుటుంబం మీద సురేఖ తీవ్రస్థాయిలో విమర్శలు చేసింది. అప్పట్లో రేవంత్ ప్రభుత్వం ఆమెకు అండగా ఉంది. సురేఖ లేదా ఆమె కుమార్తె లేదా కొండా మురళి ప్రతిసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం.. పరిపాటిగా మారిపోవడంతో.. ఆమెను తప్పించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనిపై క్లారిటీ రావాలంటే ఇంకా కొద్దిరోజులు సమయం పట్టి అవకాశం ఉంది.

# తెలంగాణలో ఎయిర్‌పోర్టుకు నోటిఫికేషన్ జారీ




అదిలాబాద్, : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రతిపాదిత ఎయిర్‌ఫీల్డ్ ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం 2,069 ఎకరాలు సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించగా.. తొలివిడతగా 160.32 ఎకరాలకు రెవెన్యూ శాఖ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. అర్లి–బి పరిధిలో 58 మంది రైతుల భూములు ఇందులో ఉన్నాయి. కచ్‌కంటి, టాక్లి ప్రాంతాల్లో మరికొంత భూమికి నోటిఫికేషన్ సిద్ధమవుతోంది. 60 రోజుల్లో అభ్యంతరాలు తెలపాలని అధికారులు సూచించారు.తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. వరంగల్ మామూనూరుతో పాటు రామగుండం, ఆదిలాబాద్, కొత్తగూడెం ఎయిర్‌పోర్టును ప్రతిపాదించారు. ప్రస్తుతం వరంగల్ మామూనూరుతో పాటు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులు నిర్మాణానికి సిద్ధమయ్యాయి. తాజాగా.. ఆదిలాబాద్ ఎయిర్‌ఫీల్డ్ ఏర్పాటుకు మరో ముందడుగు పడింది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం 2069 ఎకరాలను సేకరించాలని డిసైడ్ కాగా.. తొలివిడతలో 160.32 ఎకరాల భూసేకరణకు రెవెన్యూ శాఖ తాజాగా ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేయటం ప్రాధాన్యం సంతరించుకుంది.ఆదిలాబాద్ గ్రామీణ మండలం అర్లి–బి గ్రామ పరిధిలోని 58 మంది రైతుల నుంచి సేకరించనున్న భూమి వివరాలను తాజా నోటిఫికేషన్‌లో పొందుపర్చారు. అదే మండలంలోని కచ్‌కంటి గ్రామ పరిధిలో 29.19 ఎకరాలతో పాటు టాక్లి గ్రామ శివారులోని మరో 5.20 ఎకరాల భూ సేకరణకు నోటిఫికేషన్ రెడీ చేస్తున్నట్లు ఆర్డీవో జగదీశ్వర్‌రావు వెల్లడించారు. నోటిఫికేషన్ జారీ అయిన తేదీ నుంచి మరో 60 రోజుల్లో ఎవైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా తెలపాల్సి ఉంటుందని అన్నదాతలకు సూచించారు. త్వరలోనే గ్రామసభలు నిర్వహించి పరిహారం విషయంలో అభిప్రాయ సేకరణ చేస్తామని వెల్లడించారు. కలెక్టర్ అనుమతి లేకుండా నోటిఫికేషన్‌లో పొందుపర్చిన భూములకు సంబంధించిన ఎలాంటి లావాదేవీలు, అభివృద్ధి, తాకట్టు వంటి పనులు చేపట్టవద్దని స్పష్టం చేశారు.కీలకమైన అనుకుంట, ఖానాపూర్ గ్రామ శివారులో సర్వే పూర్తి చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు ముందుగా మూతపడ్డ సీసీఐ భూములను సేకరిస్తారని ప్రచారం జరిగినా.. వాటి జోలికి వెళ్లడం లేదని అధికారులు చెప్పారు. దీంతో ఆ పరిశ్రమ తిరిగి తెరుచుకునే ఆశలు సజీవంగా ఉన్నాయనే వాదన వినిపిస్తోంది. ఇదిలా ఉండగా.. ఆదిలాబాద్ పట్టణం నుంచి అనుకుంట మీదుగా వెళ్లే ప్రధాన దారిని కచ్‌కంటి గుండా మళ్లిస్తారన్న ప్రచారం జరుగుతోంది. దీంతో ఆయా గ్రామస్థుల్లో కలవరం మె?దలైంది. తాజాగా బెంగళూరు నుంచి వచ్చిన ఇండియన్ కోస్ట్ గార్డ్ సర్వీసు విభాగ బృందం ఏరియల్ సర్వే చేయడం.. దాంతో పాటుగా భూసేకరణ ప్రక్రియ ఊపందుకోవడం ప్రతిపాదిత ఎయిర్‌ఫీల్డ్ అభివృద్ధిపై ఆదిలాబాద్ జిల్లావాసుల్లో ఆసక్తి నెలకొంది. ఈ ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే అన్ని విధాలుగానూ ఆదిలాబాద్ అభివృద్ధి చెందనుంది.

# సెక్రటేరియట్‌లో సోలార్ కార్ పార్కింగ్.. డిసెంబరులోగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశం



హైదరాబాద్, : తెలంగాణ సెక్రటేరియట్‌లో రూ.26.81 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న సోలార్ కార్ పార్కింగ్ వ్యవస్థ పనులను డిసెంబరు నాటికి పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉత్తర భాగంలో రెండు, దక్షిణంలో మూడు, పశ్చిమంలో ఒక వరుసగా సోలార్ ప్యానెళ్లతో షెడ్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ వ్యవస్థ ద్వారా సుమారు 90 వేల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి, సెక్రటేరియట్ నెలవారీ విద్యుత్ బిల్లులో 16 శాతం వరకు ఆదా చేయవచ్చని మంత్రి తెలిపారు. నార్కెట్‌పల్లి వంతెన పనులను కూడా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.తెలంగాణ సెక్రటేరియట్‌లో విద్యుత్ ఆదాతో పాటు పర్యావరణహిత మౌలిక వసతులను పెంచే దిశగా సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. రూ.26.81 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న సోలార్ కార్ పార్కింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయనుండగా.. ఈ పనులను ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేయాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సెక్రటేరియట్ ప్రాంగణంలోని కార్ పార్కింగ్ ప్రాంతాల్లో సోలార్ ప్యానెళ్లతో కూడిన షెడ్లను ఏర్పాటు చేయడం ద్వారా ఒకేసారి వాహనాల పార్కింగ్, విద్యుత్ ఉత్పత్తి జరిగేలా ఈ వ్యవస్థను రూపొందిస్తున్నారు. సెక్రటేరియట్‌లో శనివారం ఆర్అండ్‌బీ ఉన్నతాధికారులతో మంత్రి కోమటిరెడ్డి సమీక్ష నిర్వహించారు. సోలార్ కారు పార్కింగ్, సీఆర్ఐఎఫ్ పనులు, వివిధ వంతెనల నిర్మాణ పురోగతిపై అధికారులతో చర్చించారు. సోలార్ పార్కింగ్ ప్రాజెక్టు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా పనుల వేగాన్ని పెంచాలని సూచించారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ పడకుండా, సమన్వయంతో ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. సోలార్ పార్కింగ్ వ్యవస్థ అందుబాటులోకి వస్తే సెక్రటేరియట్‌కు అవసరమైన విద్యుత్‌లో ఎక్కువ శాతం అక్కడే ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా సుమారు 90 వేల యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చునని మంత్రి వెల్లడించారు. ఫలితంగా సెక్రటేరియట్ నెలవారీ విద్యుత్ బిల్లులో దాదాపు 16 శాతం వరకు ఆదా అయ్యే ఛాన్సుందన్నారు. ప్రభుత్వ భవనాల్లో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచే చర్యల్లో భాగంగా ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. సెక్రటేరియట్ ఉత్తర భాగంలో రెండు వరుసలు, దక్షిణ భాగంలో మూడు వరుసలు, పశ్చిమ భాగంలో ఒక వరుసగా సోలార్ ప్యానెళ్లతో కూడిన కార్ పార్కింగ్ షెడ్లను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. అందుకు సంబంధించిన డిజైన్లు, నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. పార్కింగ్ సదుపాయం మెరుగుపడటంతో పాటు సౌర విద్యుత్ ఉత్పత్తి జరిగేలా నిర్మాణాన్ని సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

# 528.58 చదరపు అడుగుల్లో ఇందిరమ్మ ఇళ్లు



హైదరాబాద్, : హైదరాబాద్ క్యూర్ పరిధిలో పేదల కోసం నిర్మించనున్న ఇందిరమ్మ టవర్లకు నిర్మాణ అనుమతుల ప్రక్రియ ప్రారంభమైంది. సీఎం రేవంత్‌రెడ్డి భూమిపూజ అనంతరం గృహ నిర్మాణ సంస్థ అధికారులు జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీలకు దరఖాస్తులు సమర్పించారు. ఆయా భూముల పత్రాలను చీఫ్ సిటీ ప్లానర్లు పరిశీలిస్తున్నారు. క్యూర్ పరిధిలో 16 ప్రాంతాల్లో తొమ్మిది, పది అంతస్తుల టవర్లుగా 7,680 ఇళ్లు నిర్మించనున్నారు. ఒక్కో ఫ్లాట్ కామన్ ఏరియాతో కలిపి 528.58 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. అనుమతులు వచ్చిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.హైదరాబాద్ క్యూర్ పరిధిలో పేదల సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ టవర్ల నిర్మాణ ప్రక్రియ వేగం పుంజుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ప్రాంతంలో భూమిపూజ నిర్వహించడంతో నిర్మాణానికి సంబంధించిన తదుపరి కార్యాచరణ ప్రారంభమైంది. ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి అవసరమైన అనుమతుల కోసం గృహ నిర్మాణ సంస్థ అధికారులు జీహెచ్ఎంసీ, సైబరాబాద్ నగరపాలక సంస్థ, మల్కాజిగిరి నగరపాలక సంస్థలకు దరఖాస్తులు సమర్పించారు.ప్రాజెక్టుకు సంబంధించిన భూముల యాజమాన్య హక్కులు, పత్రాలు, నిర్మాణ ప్రతిపాదనలను పరిశీలించి అనుమతులు జారీ చేయాలని ఆయా కార్పొరేషన్ల కమిషనర్లు టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు చీఫ్ సిటీ ప్లానర్ల ఆధ్వర్యంలో శుక్రవారం సంబంధిత పత్రాల పరిశీలన ప్రారంభమైంది. టవర్ల రూపంలో బహుళ అంతస్తుల భవనాలు నిర్మించనున్నందున ఒక్కో టవర్‌కు విడిగా నిర్మాణ అనుమతులు మంజూరు చేసే విధానాన్ని అధికారులు అనుసరించనున్నారు.జీహెచ్ఎంసీ పరిధిలోని తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో 11 ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 10 ప్రాంతాల్లో 4,320 ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ పూర్తయింది. మరోవైపు సీఎంసీ పరిధిలోని నాలుగు, ఎంఎంసీ పరిధిలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన దరఖాస్తులు కూడా సమర్పించినట్లు అధికారులు తెలిపారు. అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని జీహెచ్ఎంసీ అధికారులు చెబుతున్నారు. భూముల అందుబాటు, నిర్మాణ అనుమతులు, సాంకేతిక పరిశీలనలు వంటి ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి పనులను దశలవారీగా ప్రారంభించనున్నారు.క్యూర్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో మొత్తం 16 ప్రాంతాల్లో 7,680 ఇళ్లను ప్రభుత్వం నిర్మించనుంది. వీటిని తొమ్మిది, పది అంతస్తుల టవర్ల రూపంలో నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ భూములను సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు. నియోజకవర్గాల వారీగా చూస్తే.. రాజేంద్రనగర్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లిలో 480, మహేశ్వరం పరిధిలోని జల్‌పల్లిలో 480, ఖైరతాబాద్‌లో హకీంపేట్ దర్గా వద్ద 120, నాంపల్లిలోని రెడ్‌హిల్స్‌లో 360, అదే ప్రాంతంలోని నిలోఫర్ సమీపంలో 120, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కాలనీ సమీపంలో 360, కార్వాన్‌లోని కుల్సుంపురలో 480, బహదూర్‌పురలోని నందిముస్లాయిగూడలో 480 ఇళ్లు నిర్మించనున్నారు.అలాగే సనత్‌నగర్ పాటిగడ్డలో 480, అంబర్‌పేట్ సిటీ పోలీస్ లైన్స్‌లో 480, మలక్‌పేట్ గడ్డిఅన్నారం ఆర్అండ్‌బీ క్వార్టర్స్‌లో 480, శేరిలింగంపల్లి రాయదుర్గంలో 480, ఇబ్రహీంపట్నం బండ్లగూడ ఎల్ఐజీ కాలనీ వద్ద 480, మల్కాజిగిరి కౌకూర్‌లో 480, కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో 480, మేడ్చల్ పోచారం ఎల్ఐజీ కాలనీలో 480, గాజులరామారంలో 480, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోయిన్‌పల్లిలో 140 ఇళ్లను నిర్మించనున్నట్లు ప్రణాళికలో ఉంది. డిజైన్ల ప్రకారం ఒక్కో ఫ్లాట్ సాధారణ ప్రాంతాలను కలుపుకొని 528.58 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగి ఉంటుంది. బహుళ అంతస్తుల టవర్లలో నిర్మించనున్న ఈ ఇళ్లలో ప్రాథమిక సౌకర్యాలు, కామన్ ఏరియాలను కూడా ప్రణాళికలో భాగంగా చేర్చారు.

# ములుగు జిల్లాలో నేలకూలిన 118 భారీ వృక్షాలు

వరంగల్, : దట్టమైన అడవులకు ప్రసిద్ధి ములుగు జిల్లా. ఈ ప్రాంతంలో ప్రసిద్ధమైన సమ్మక్క సారలమ్మ.. బోగత జలపాతం.. గోదావరి నది ప్రవాహం.. ఇంకా అనేక రకాల ప్రకృతి ప్రసాదించిన వింతలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో దట్టమైన అడవులు ఉండడంతో జీవవైవిధ్యం కూడా అద్భుతంగా ఉంటుంది. ఇక్కడ ప్రకృతి రూపొందించిన అనేక వింతలు ఉన్నాయి. వాటిని చూసేందుకు ఏడాది పొడవునా పర్యాటకులు వస్తూనే ఉంటారు.దట్టమైన అడవులకు పేరుగాంచిన ములుగులో అసాధారణమైన విధ్వంసం కొనసాగుతోంది. ఇది పర్యావరణ శాస్త్రవేత్తలను.. స్థానికులను ఆందోళనకు గురిచేస్తుంది. ఇక్కడ వందల సంవత్సరాల నాటి మహావృక్షాలు కూడా క్షణాల్లో నేలమట్టమవుతున్నాయి. వరుసగా ఈ సంఘటనలు జరగడంతో అడవి స్వరూపం పూర్తిగా మారిపోతుంది. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో ఈ దారుణాలు రెండుసార్లు జరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో శాస్త్రీయ అధ్యయనం జరగాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు.సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం ఆగస్టు 31న తాడ్వాయి మండలం మేడారం అటవీ ప్రాంతంలో రాకాసి గాలులు వీచాయి. ఈ ప్రమాదంలో దాదాపు విస్తారమైన వృక్షాలు నేల కూలిపోయాయి. ఈ నష్టం నుంచి ఇంకా తేరుకోక ముందే, గత ఏడాది జూలై 28న మంగపేట మండలం కోమటిపల్లి పరిధిలో అడవుల్లో పెను విధ్వంసం జరిగింది. కొద్ది నిమిషాల పాటు భారీగా గాలి వీచింది. ఈ ప్రమాదంలో పెద్ద పెద్ద వృక్షాలు నేల కూలిపోయాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి.ఇలా విధ్వంసం జరగడానికి టోర్నడో.. డౌన్ బర్స్ట్ కారణమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఒకేసారి భారీగా గాలివీస్తే దానిని టోర్నడో అంటారు. క్యుములోనింబస్ మేఘాల నుంచి చల్లటి గాలి ఒకసారిగా అత్యంత వేగంతో భూమిని తాకడం.. అది నాలుగు దిశల విస్తరిస్తే దానిని డౌన్ బర్స్ట్ అని పిలుస్తుంటారు. ఇటువంటి వాటివల్లే ములుగు జిల్లాలో ముఖ్యంగా అటవీ ప్రాంతంలో ఈ స్థాయిలో విధ్వంసం జరుగుతోందని విశ్లేషకులు అంటున్నారు. అయితే వీటిపై పూర్తిగా క్లారిటీ రావాలంటే శాస్త్రీయ అధ్యయనం జరగాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గాలి వీచిన వేగం.. ప్రయాణించిన మార్గం.. నేల కూలిపోయిన వృక్షాల నమూనాలు.. డాప్లర్ రాడార్ సమాచారం వంటి ఆధారంగా వీటిని విశ్లేషించాల్సి ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే ఈ తరహా విపత్తుల వల్ల సహజ ఆవాసాలు పూర్తిగా నాశనం అవుతాయని.. పర్యావరణం దెబ్బతింటుందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సికింద్రాబాద్ స్టేషన్ ప్రయాణికులకు వరల్డ్ క్లాస్ ఫెసిలిటీస్

హైదరాబాద్: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. రూ.714.73 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టును ఎయిర్‌పోర్ట్ తరహా ప్రపంచస్థాయి సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నారు. పనులు పూర్తయిన తర్వాత డిసెంబర్ నుంచి ప్రయాణికులకు ఆధునిక వసతులు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం రోజుకు సుమారు 1.5 లక్షల మంది ప్రయాణికులు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారు. రోజూ దాదాపు 180 రైళ్లు ఈ స్టేషన్‌కు వచ్చి వెళున్నాయి. ఆధునీకరణ తర్వాత ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉండటంతో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను రూపొందిస్తున్నారు.స్టేషన్ పునరాభివృద్ధిలో భాగంగా పార్కింగ్ సదుపాయాలపైనా ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో భారీ సంఖ్యలో ఈవీ ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రయాణికులు తమ వాహనాలను పార్క్ చేయడంతో పాటు ఛార్జింగ్ చేసుకునేలా పార్కింగ్ ప్రాంతాల్లోనే ప్రత్యేక మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. బోయిగూడ వైపు బేస్‌మెంట్ పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రాంతంలోనే 120 ఈవీ ఛార్జింగ్ పాయింట్లు అందుబాటులోకి రానున్నాయి. వీటిలో 100 పాయింట్లు నాలుగు చక్రాల ఎలక్ట్రిక్ వాహనాల కోసం, మరో 20 పాయింట్లు ద్విచక్ర వాహనాల కోసం కేటాయించారు. దీంతో రైల్వే స్టేషన్‌కు కార్లు, బైక్‌లపై వచ్చే ప్రయాణికులకు ఒకేచోట పార్కింగ్‌తో పాటు ఛార్జింగ్ సదుపాయం లభించనుంది.మరోవైపు గణేశ్ టెంపుల్ వైపు మల్టీ లెవెల్ పార్కింగ్ సదుపాయాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో 80 ఈవీ ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నారు. నాలుగు చక్రాల వాహనాల కోసం 60, ద్విచక్ర వాహనాల కోసం 20 ఛార్జింగ్ పాయింట్లు కేటాయించారు. బోయిగూడ, గణేశ్ టెంపుల్ పార్కింగ్ ప్రాంతాలను కలిపితే సికింద్రాబాద్ స్టేషన్ పరిసరాల్లోనే మొత్తం 200 ఈవీ ఛార్జింగ్ పాయింట్లు అందుబాటులోకి రానున్నాయి. రైల్వే స్టేషన్ పునరాభివృద్ధిలో భాగంగా ప్రయాణికుల సౌకర్యాలతో పాటు పర్యావరణహిత రవాణాకు ప్రాధాన్యం ఇవ్వడం కూడా ఈ ప్రాజెక్టులోని ముఖ్యాంశంగా మారింది. భవిష్యత్‌లో పెరిగే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుగానే ఛార్జింగ్ మౌలిక వసతులను ఏర్పాటు చేయడం ద్వారా స్టేషన్ ప్రాంతాన్ని ఈవీ ఫ్రెండ్లీ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన తొలి విమానం.. ప్రయాణికులకు గిఫ్ట్‌లుసికింద్రాబాద్‌తో పాటు నగరంలోని ఇతర రైల్వే స్టేషన్లలోనూ ఈవీ ఛార్జింగ్ సదుపాయాలను విస్తరిస్తున్నారు. హైటెక్ సిటీ, నెక్లెస్ రోడ్, ఫిరోజ్‌గూడ, సుచిత్ర సర్కిల్, నేరేడ్‌మెట్, హఫీజ్‌పేట్, బేగంపేట్, ఉమ్దానగర్, సీతాఫల్‌మండి స్టేషన్లలో కూడా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. దీంతో రైల్వే ప్రయాణికులు తమ ఎలక్ట్రిక్ వాహనాలను ఛార్జ్ చేసుకునే అవకాశాలు నగరవ్యాప్తంగా పెరుగుతున్నాయి. సికింద్రాబాద్ స్టేషన్ ఆధునీకరణ పూర్తయిన తర్వాత రైళ్ల సంఖ్య, ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున పార్కింగ్, వాహన ఛార్జింగ్, ప్రయాణికుల నిర్వహణ వంటి అంశాలకు ఇప్పటి నుంచే ప్రాధాన్యం ఇవ్వడం కీలకంగా మారింది. ప్రపంచస్థాయి ప్రయాణికుల సౌకర్యాలతో పాటు భవిష్యత్ రవాణా అవసరాలకు అనుగుణంగా ఈ స్టేషన్‌ను అభివృద్ధి చేయడమే ప్రాజెక్టు ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.

# కేంద్రం ముందు మోకరిల్లి స్మార్ట్ మీటర్లు పెట్టే కుట్ర చేస్తున్న రేవంత్ సర్కార్

## -ప్రభుత్వాన్ని హెచ్చరించిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ : కేంద్రం తెచ్చిన కొత్త పథకంపై సంతకం పెట్టి రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రయత్నం రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అరోపించారు. గతంలో రైతులను ఇబ్బంది పెట్టేలా చేసిన నల్ల చట్టాల్లో భాగంగా తేవాలనుకున్న స్మార్ట్ మీటర్లను మళ్లీ తేవాలని కేంద్రం చేస్తున్న కుట్రలకు రేవంత్ సర్కార్ మోకరిల్లింది. అదానీ వ్యాపారాన్ని ప్రోత్సహించేందుకు, ప్రజలకు నష్టం చేసేందుకు ఈ స్మార్ట్ మీటర్లను తెస్తున్నారని అన్నారు.దీనికి సంబంధించి ప్రజల మైండ్ వాష్ చేసేందుకు ఇటీవలే నెక్లెస్ రోడ్ లో డెమో కార్యక్రమం పెట్టారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ సీఎండీ కూడా స్మార్ట్ మీటర్లు తెస్తున్నామని చెప్పారు. గతంలో మనం ఈఆర్సీలో గొడవ చేస్తే రైతుల బావికాడ మోటార్లకు మీటర్లు పెట్టమని చెప్పారు . కానీ ఇప్పుడు ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణలో ఇప్పుడున్నవన్నీ కూడా స్మార్ట్ మీటర్లే. కానీ కొత్తగా తేనున్న స్మార్ట్ మీటర్ల ద్వారా చాలా నష్టం ఉంటుంది. ఈ మీటర్ల పెడితే మనం ముందే ఫోన్ లో రీఛార్జ్ చేసుకున్నట్లు ప్రీ పెయిడ్ రీఛార్జ్ చేసుకోవాలి. దీని ద్వారా మనకు ఎప్పుడు రీఛార్జ్ అయిపోతే అప్పుడు కరెంట్ పోతుందని అన్నారు.యూపీలో ఇదే విధంగా మీటర్లు పెడితే ఆ మీటర్లను తీసి ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ ఆఫీస్ లలో ప్రజలు వేసి వెళ్తున్నారు. పైగా స్మార్ట్ మీటర్ల కారణంగా ప్రభుత్వం ఇస్తామన్న 2 వందల యూనిట్ల ఫ్రీ కరెంట్ ఎత్తివేసే పరిస్థితి ఉంటుంది.

# సీఏఎస్‌కు చెడ్డపేరు తెచ్చేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు

షేర్ల కోసం అమలు చేస్తున్న క్లోజింగ్ ఆక్షన్ సెషన్ (సీఏఎస్) విధానానికి చెడ్డపేరు తెచ్చేందుకు అక్రమ పద్ధతుల ద్వారా ఎవరైనా ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని సెబీ ఛైర్మన్ తుహిన్ కాంత పాండే తెలిపారు. సీఏఎస్‌పై మార్కెట్ వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, పాండే స్పందించారు. 'వ్యాల్యూమ్ వెయిటెడ్ యావరేజ్ ప్రైజ్' (వీడబ్ల్యూఏపీ) విధానం కంటే, సీఏఎస్‌లోనే అక్రమాలను గుర్తించే సామర్థ్యం సెబీకి ఎక్కువగా ఉంటుందని పాండే తెలిపారు. 'పారదర్శకత కోసమే సీఏఎస్ తెచ్చాం. ఇందులో అక్రమాలు జరిగితే, మేం వాటిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటాం' అని పరిశ్రమల సంఘం ఫిక్కీ నిర్వహించిన కార్యక్రమంలో పాండే వివరించారు. సీఏఎస్ విధానంలో మార్కెట్ వర్గాల ప్రాతినిథ్యం పెరుగుతోందని, ముఖ్యంగా మ్యూచువల్ ఫండ్‌లు, ప్రొప్రయిటరీ ట్రేడర్లు ఈ విధానాన్ని స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. కృత్రిమమేధ వినియోగానికి యత్నాలు: ఫ్యూచర్స్, ఆప్షన్స్ మార్కెట్లో రిటెయిల్ పెట్టుబడిదార్ల లావాదేవీల పనితీరుకు సంబంధించి మరింత వివరణాత్మక, తాజా గణాంకాలను గురువారం విడుదల చేస్తామని పాండే తెలిపారు. రిటెయిల్ మదుపర్లు చేసిన లావాదేవీల్లో 90 శాతానికి పైగా నష్టాలకు దారితీశాయని సెబీ గతంలో జరిపిన అధ్యయనంలో వెల్లడైంది. మార్కెట్లలో కృత్రిమ మేధ/మెషీన్ లెర్నింగ్ సాంకేతికతలను బాధ్యతాయుతంగా వినియోగించేందుకు అవసరమైన మార్గదర్శకాలను కూడా త్వరలోనే సెబీ జారీ చేయనుంది.




## బీమాపై తెలుగు రాష్ట్రాల్లో అవగాహన పెరుగుతోంది....



సంప్రదాయ పొదుపు సాధనంగానే కాకుండా, కుటుంబాల దీర్ఘకాలం ఆర్థిక భద్రతకు భరోసానిచ్చే సాధనంగా బీమా పాలసీలను ప్రజలు పరిగణనలోకి తీసుకుంటున్నారని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ (సీడీబీ) అమిష్ బాంకర్ వివరించారు. తెలుగు రాష్ట్రాల్లో బీమా పాలసీలపై దేశ సగటుకన్నా ఎక్కువ అవగాహన ఉందని, దీనికి అనుగుణంగా కార్యకలాపాలను విస్తరిస్తున్నట్లు బుధవారం ఇక్కడ చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 13, తెలంగాణలో 11శాఖలతో సేవలు అందిస్తున్నట్లు.. కొత్తగా మరో 4 శాఖలు ఏర్పాటు చేస్తామని వివరించారు. తెలంగాణలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో టర్మ్ పాలసీల్లో 60.7% వార్షిక వృద్ధి కనిపించిందన్నారు. ఇక్కడ మొత్తం 6.56 లక్షల మందికి జీవిత బీమా రక్షణ కల్పిస్తున్నట్లు వివరించారు. గత ఏడేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.1,192 కోట్ల విలువైన జీవిత బీమా పరిహారాన్ని నామినీలకు చెల్లించినట్లు పేర్కొన్నారు. 'యువత తమ కుటుంబ భద్రత కోసం టర్మ్ పాలసీలు తీసుకుం టున్నారు. 45-50 ఏళ్ల వయసులోనే రిటైర్ అవ్వాలని భావించే వారు పెరుగుతుండటంతో, పదవీ విరమణ పాలసీలకూ గిరాకీ పెరుగుతోంది. కృత్రిమ మేధ, డిజిటల్ సేవల వినియోగం అత్యంత సులభంగా మారవడంతో.. తెలుగు రాష్ట్రాల్లో బీమా పాలసీలపై దేశ సగటుకన్నా ఎక్కువ అవగాహన ఉందని, దీనికి అనుగుణంగా కార్యకలాపాలను విస్తరిస్తున్నట్లు బుధవారం ఇక్కడ చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 13, తెలంగాణలో 11 శాఖలతో సేవలు అందిస్తున్నట్లు.. కొత్తగా మరో 4 శాఖలు ఏర్పాటు చేస్తామని వివరించారు. తెలంగాణలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో టర్మ్ పాలసీల్లో 60.7% వార్షిక వృద్ధి కనిపించిందన్నారు. బీమా తీసుకునే పద్ధతులూ మారుతున్నాయి. ముఖ్యంగా ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల నుంచీ బీమా పాలసీలకు గిరాకీ పెరుగుతోంది. మహిళలు, ప్రవాస భారతీయుల కోసం ప్రవేశ పెడుతున్న ప్రత్యేక పాలసీలు మార్కెట్లో సానుకూల మార్పులకు కారణం అవుతున్నాయి' అని వివరించారు. సంస్థ పేరును ఐసీఐసీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్‌గా మార్చే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపినట్లు అమిష్ బాంకర్ వెల్లడించారు.

# ఏడో రోజూ నిఫ్టీ కుదేలు

## సెన్సెక్స్ మరో 326 పాయింట్లు పతనం...

అమెరికా-ఇరాన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ గడువు ముగిసినప్పటికీ దౌత్యపరమైన పరిష్కారం లభించకపోవడం, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు విపరీతంగా పెరగడం దలాల్ స్ట్రీట్‌ను బెంబేలెత్తిస్తున్నాయి. ఈ ప్రతికూల పరిణామాల నేపథ్యంలో దేశీయ సూచీలు బుధవారం కూడా తీవ్ర నష్టాలతో ముగిశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ వరుసగా నాలుగో రోజు క్షీణించగా, ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ వరుసగా ఏడో రోజూ పతనాన్ని చవి చూసింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 325.78 పాయింట్లు లేదా 0.42 శాతం నష్టపోయి 76,909. 68కు పరిమితమయ్యింది. ట్రేడింగ్ సమయంలో
ఒక దశలో ఇది 412.57 పాయింట్లు పడిపోయి 76,822.89 కనిష్ట స్థాయికి చేరింది. కాగా.. గత నాలుగు రోజుల్లోనే సెన్సెక్స్ ఏకంగా 1,170.28 పాయింట్లు లేదా 1.49 శాతం కోల్పోయింది. మరోవైపు, 50 షేర్ల ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 76.60 పాయింట్లు లేదా 0.32 శాతం పడిపోయి 24,078.30 వద్ద ముగిసింది.
గతఏడు సెషన్లలో నిఫ్టీఏకంగా 505.5 పాయింట్లు లేదా 2 శాతం పతనమవ్వడం ఇన్వెస్టర్లను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. సెన్సెక్స్-30లో పవర్ గ్రిడ్, బాజాజ్ ఫైనాన్స్, లార్సన్ అండ్ టూబ్రో, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రధానంగా నష్టపోగా.. హెచ్‌సిఎల్ టెక్, ఎటర్నల్, కోటక్ మ హీంద్రా బ్యాంక్,



సన్ ఫార్మా షేర్లు లాభాల్లో ముగిశాయి. బిఎస్‌ఇ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.73 శాతం పడిపోయింది. రంగాలవారీగా పవర్ (1.69 శాతం), క్యాపిటల్ గూడ్స్ (1.59 శాతం), యుటిలి టీస్ (1.25 శాతం)రంగాలు నష్టాలను చవి చూశాయి.
బిఎస్‌ఇసెన్సెక్స్ వరు సగానాలుగో రోజు క్షీణించగా,ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ వరుసగా ఏడో రోజూ పతనాన్ని చవి చూసింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 325.78 పాయింట్లు లేదా 0.42 శాతం నష్టపోయి 76,909.68కు పరిమితమయ్యింది.

# ప్రతి వారం ఒక కొత్త సినిమా..

NETFLIX

ఈ ఏడాది పెద్ద సంఖ్యలో సినిమాల జాబితాతో ఆకట్టుకునేందుకు సిద్ధమైన నెట్‌ఫ్లిక్స్, ద్వితీయార్థంలో ప్రతి వారం తమిళ, తెలుగు, మలయాళ భాషల నుండి ఒక కొత్త సినిమాను విడుదల చేయనుంది. 2026, ప్రథమార్థంలో 'మేడ్ ఇన్ కొరియా' వంటి చిత్రాలు 54 దేశాల్లో ట్రెండ్ అయి రికార్డు విజయం సాధించిన వేగంతోనే, రాబోయే రోజుల్లో రామ్‌చరణ్ 'పెద్ది', విజయ్ దేవరకొండ 'రణబాలి',నాని 'ప్యారడైజ్', ధనుష్ 'ఓం' వంటి భారీ చిత్రాలతో పాటు 'సూపర్ సుబ్బు' (తెలుగు), 'ది గేమ్' (తమిళం) వంటి ఒరిజినల్ సిరీస్‌లను ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది.
మైత్రి మూవీ మేకర్స్, ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థల భాగస్వామ్యంతో బ్లాక్‌బస్టర్లతో పాటు కథాబలమున్న చిత్రాలకు వేదికగా నిలుస్తున్న నెట్‌ఫ్లిక్స్,
దక్షిణాది ప్రామాణిక కథలను ప్రపం చవ్యాప్తంగా దాదాపు 59 దేశాల టాప్-10 జాబితాలోకి చేర్చి సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. మైత్రి మూవీ మేకర్స్ సహ వ్యవస్థాపకుడు నవీన్ యెర్నేని మాట్లాడుతూ,భారీ స్థాయిలో రూపొందిన 'పుష్ప 2' చిత్రంతో నెట్‌ఫ్లిక్స్‌తో మా భాగస్వా మ్యం ప్రారంభమైంది.
ఆచిత్రం భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల అభిమానాన్ని పొందింది. నెట్‌ఫ్లిక్స్ వంటి భాగస్వాముల సహకారంతో సృజనాత్మకతకు మరింత పదును పెడుతూ, 'డ్యూడ్' లాంటి కథ, పాత్రలకు ప్రాధాన్యమిచ్చే చిత్రాలను కూడా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనుకుంటున్నామని వెల్లడించారు.


## షుగర్ ధరల్లో రికార్డు జంప్..

## 18 రోజుల్లో ఇంత పెరిగిందా?



మధ్యప్రదేశ్‌లో చక్కెర ధరలు ఒక్కసారిగా భారీగా పెరిగాయి. కేవలం 18 రోజుల వ్యవధిలోనే కిలో చక్కెర ధర దాదాపు రూ.18 వరకు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. దీంతో భోపాల్ హోల్‌సేల్ మార్కెట్‌లో కిలో చక్కెర ధర రూ.61కు చేరింది. ఇంత తక్కువ సమయంలో చక్కెర ధరలు ఈ స్థాయిలో పెరగడం గతంలో ఎప్పుడూ చూడలేదని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. చక్కెర ధరల పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వ స్టాక్ విధానం కూడా ఓ కారణమని వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చక్కెర నిల్వల పరిమితిని ఎక్కువగా ఉంచిందని, దీనివల్ల మార్కెట్‌లో సరఫరాపై ప్రభావం పడుతోందని అంటున్నారు. స్టాక్ పరిమితిని తగ్గిస్తే మార్కెట్‌లో చక్కెర లభ్యత పెరిగి ధరలను కొంతవరకు నియంత్రించే అవకాశం ఉంటుందని వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. చక్కెర ధరల పెరుగుదలకు మరో ప్రధాన కారణంగా చెరకు నుంచి ఇథనాల్ ఉత్పత్తి పెరగడాన్ని వ్యాపారులు సూచిస్తున్నారు.
చక్కెర తయారీకి వినియోగించే చెరకులో కొంత భాగాన్ని ఇథనాల్ ఉత్పత్తికి మళ్లించడంతో చక్కెర తయారీపై ప్రభావం పడుతోందని వారు అభిప్రాయపడుతున్నారు. డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా లేకపోవడంతో ధరలు పెరుగుతున్నాయని మార్కెట్ వర్గాల అంచనా వేస్తున్నాయి. మరోవైపు త్వరలో పండుగల సీజన్ ప్రారంభం కానుండటంతో చక్కెరకు డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉంది. ధరల పెరుగుదల కొనసాగితే స్వీట్లు, ఇతర ఆహార పదార్థాల ధరలపై కూడా ఈ ప్రభావం పడొచ్చని వ్యాపారులు చెబుతున్నారు.
ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో చక్కెర మరింత ప్రియం కావచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో ఈసారి పండుగల సమయంలో స్వీట్లు కొనుగోలు చేయడం సామాన్యుల జేబుకు మరింత భారంగా మారే అవకాశం కనిపిస్తోంది.

## ధరలు పెంచేసిన హ్యుండాయ్ మోటార్...



ముడిసరుకుల ధరల భారం, గ్లోబల్ మార్కెట్లో పెరుగుతున్న నిర్వహణ ఖర్చుల సవాళ్ల మధ్య ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం 'హ్యుండాయ్ మోటార్ ఇండియా' వాహనదారులకు బ్యాడ్‌న్యూస్ ప్రకటించింది. పెరుగుతున్న ఖర్చులను భరించేందుకు వచ్చే సెప్టెంబర్ నుండి తమ అన్ని వాహనాల ధరలను మోడల్, వేరియంట్‌ను బట్టి 1 శాతం వరకు పెంచుతున్నట్లు బుధవారం ప్రకటించింది. ఈఏడాదిలోనే హ్యుండాయ్ మూడోసారి ధరలను పెంచడం గమనార్హం.ఇప్పటికే కంపెనీ జనవరిలో 0.6 శాతం, 1శాతం (గరిష్టంగా రూ. 12,800 వరకు) పెంచింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక-రాజకీయ ఒత్తిళ్లు, ఇంధన ధరల హెచ్చుతగ్గులు, రవాణా సమస్యల వల్ల పెరిగిన తయారీ వ్యయ భారాన్ని ఎక్కువ కాలం మోయలేక, కొంతభాగాన్ని కొనుగోలుదారులపై వేయక తప్పడం లేదని కంపెనీ స్పష్టం చేసింది. అయితే ఇది కేవలం హ్యుండాయ్ సమస్య మాత్రమే కాదని, ఇప్పటికే మారుతీ సుజుకి, టాటా మోటార్స్ కూడాకొన్ని నెలల్లో రెండుసార్లు ధరలను పెంచాయని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఏడాదిలోనే హ్యుండాయ్ మూడోసారి ధరలను పెంచడం గమనార్హం. ఇప్పటికే కంపెనీ జనవరిలో 0.6శాతం, 1 శాతం (గరిష్టంగా రూ.12,800 వరకు) పెంచింది. ప్రపంచవ్యాప్తంగానెలకొన్న భౌగోళిక-రాజకీయ ఒత్తిళ్లు, ఇంధన ధరల హెచ్చుతగ్గులు, రవాణా సమస్యల వల్ల పెరిగిన తయారీ వ్యయ భారాన్ని ఎక్కువ కాలం మోయలేక, కొంతభాగాన్ని కొనుగోలుదారు లపై వేయక తప్పడం లేదని కంపెనీ స్పష్టం చేసింది.

# జిడిపి వృద్ధి 6.8 శాతమే..




న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో కొనసాగుతున్న అనిశ్చితి, ఆహార ఇంధన ద్రవ్యోల్బణ భయాలు, రూపాయి బలహీనత, ఎల్‌నినో ప్రభావం కారణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27)లో భారత జిడిపి వృద్ధి 6.8 శాతానికి పరిమితం కావచ్చని ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ (ఇండ్ రా) అంచనా వేసింది. గత ఆర్థిక సంవత్సరం నమోదైన 7.6 శాతంతో పోలిస్తే ఇది తక్కువ. అయితే మేలో వేసిన 6.7 శాతం అంచనాను తాజాగా 6.8 శాతానికి పెంచింది. రాబోయే నాలుగు త్రైమాసికాల్లో వృద్ధి వరుసగా 6.9, 6.6,6.7, 6.9 శాతంగా ఉండవచ్చని పేర్కొంది. రూపాయి సగటు విలువ డాలర్‌తో పోలిస్తే రూ.93.98గా ఉండవచ్చని తెలిపింది. ముడిచమురు ధరలు తగ్గడం ఆర్థిక వ్యవస్థకుకొంత ఊరటనిచ్చినా, ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ ఉత్పత్తి, ఆహార ధరలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని ఇండ్‌రాచీఫ్ ఎకనామిస్ట్ దేవేంద్ర పంత్ తెలిపారు. 2026-27లో వ్యవసాయ వృద్ధి 2 శాతానికి పరిమితం కావచ్చని, రిటైల్ ద్రవ్యోల్బణం సగటున 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా వేశారు. ఎల్‌నినో, పశ్చిమాసియా పరిణామాలు, బలహీనపడుతున్న రూపాయి, అంతర్జాతీయ వాణిజ్యంలో మందగమనం వంటి అంశాలు వృద్ధికి సవాళ్లగా మారవచ్చని సంస్థ పేర్కొంది.? గత ఆర్థిక సంవత్సరం నమోదైన 7.6శాతంతో పోలిస్తే ఇది తక్కువ. అయితే మేలో వేసిన 6.7 శాతం అంచనాను తాజాగా 6.8 శాతానికి పెంచింది.

# గింజ గింజలో అందం..డయాబెటిస్ కూడా పరార్



ఈ విత్తనాలు చాలా పవర్ఫుల్. మీరు ఈ సీడ్స్ ను కప్పు తిన్నా చాలు. గుండె పని తీరు మెరుగుపడటానికి, ఇంకా కొలెస్ట్రాల్ కూడా ఇది తగ్గిస్తుంది. ఇంకా చర్మ సౌందర్యానికి కూడా ఇది ఎంతో హెల్ప్ చేస్తుంది. విటమిన్ ఇ, ప్రోటీన్లతో శరీరానికి కావాల్సిన పోషకాలు ఉంటాయి. ఈ విత్తనాలు చాలా పవర్ఫుల్. అవి ఏవో కాదు పొద్దుతిరుగుడు విత్తనాలు వీటిని సన్‌ఫ్లవర్ సీడ్స్ అంటారు. ఇవి గుండె ఆరోగ్యం పని తీరు మెరుగుపడటానికి, ఇంకా కొలెస్ట్రాల్ కూడా ఇది తగ్గిస్తుంది. ఇంకా చర్మ సౌందర్యానికి కూడా ఇది ఎంతో హెల్ప్ చేస్తుంది. విటమిన్ ఇ, ప్రోటీన్లతో శరీరానికి కావాల్సిన పోషకాలు ఉంటాయి. గుండె ఆరోగ్యం: ఈ గింజల్లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ఇంకా ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ను కూడా తగ్గించి, గుండె పని తీరును మెరుగుపరుస్తాయి. ఈ రోజుల్లో హార్ట్ ఎటాక్ తో ప్రమాదంలో పడుతున్నారు. అలాంటి వాళ్ళు ఈ గింజలను తినడం అలవాటు చేసుకుంటే చాలు ఆ సమస్యల నుంచి ఉపశమనం పొందుతారు. రోగనిరోధక శక్తి: విటమిన్ ఇ, సెలీనియం వంటి యాంటీఆక్సిడెంట్లు శరీర ఇమ్యూనిటీని పెంచుతాయి. ఇంకా ఇవి జీర్ణక్రియ పని తీరును కూడా ఇది మెరుగుపరుస్తుంది. ఇంకా దీనిలో ఉండే పీచు పదార్థం జీర్ణ వ్యవస్థను కూడా సక్రమంగా పనిచేసేలా చేస్తుంది. ఇలాంటి వాళ్ళు కూడా రోజూ కప్పు తింటే చాలు. చర్మం, జుట్టు: దీనిలో విటమిన్ ఇ అందాన్ని పెంచుతుంది. ఇంకా ఈ చర్మం కూడా కాంతివంతంగా మారుతుంది. ఇంకా జుట్టు రాలడం కూడా తగ్గుతుంది. మీరు నిత్య నూతనంగా కనపడాలంటే ఇవి తింటే చాలు. ఇంకా చెప్పాలంటే ఇది షుగర్ సమస్యకు కూడా ఇది చెక్ పెడుతుంది. కాబట్టి, మీరు ఉదయం తీసుకుంటే చాలు.

## పాప్‌కార్న్ తింటే శరీరంలో ఏం జరుగుతుంది?



ఓ పక్క ఆకలి తీరుస్తూనే మరోపక్క శరీరానికి మేలు చేసే చిరుతిళ్ల జాబితా తీస్తే..అందులో మొక్కజొన్న పాప్‌కార్న్‌దే అగ్రస్థానం. చాలా మంది దీన్ని కాలక్షేపం కోసమో, సినిమా చూస్తూ సరదాగానో నమిలేస్తుంటారు కానీ.. ఇందులో దాగి ఉన్న పోషక విలువలను మాత్రం పెద్దగా పట్టించుకోరు. గుండె ఆరోగ్యాన్ని కాపాడటం నుంచి పేగుల పనితీరును మెరుగుపరచడం దాకా పాప్‌కార్న్ అందించే వైద్యపరమైన ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి.


సినిమా థియేటర్‌కు వెళ్లినా, ఇంట్లో టీవీ చూస్తూ సేదతీరుతున్నా అందరికీ ఠక్కున గుర్తొచ్చే మొదటి స్నాక్ కార్న్. అయితే సరైన పద్ధతిలో తయారు చేసుకుని తింటే ఇది శరీరానికి బోలెడన్ని పోషకాలను అందించే అద్భుతమైన ఆరోగ్య సంరక్షణిగా మారుతుందని పోషకాహార నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మొక్కజొన్న గింజలతో తయారయ్యే పాప్‌కార్న్‌లో ఫైబర్, ప్రొటీన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్.మక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. జీర్ణవ్యవస్థకు కొండంత అండ: ప్రముఖ వైద్య పరిశోధనా సంస్థ 'క్లీవ్‌ల్యాండ్ క్లినిక్' నివేదికల ప్రకారం.. పాప్‌కార్న్‌లో పీచు పదార్థంసమృద్ధిగా ఉంటుంది.

## పెరుగు తింటే జలుబు, దగ్గు వస్తాయా?



వర్షాకాలం ప్రారంభమవగానే ఆహారం విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తుంటారు. ముఖ్యంగా ఈ సమయంలో పెరుగు, మజ్జిగ వంటి పాల ఉత్పత్తులను తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు లేదా కఫం పెరుగుతుందని చాలామంది భావిస్తారు. దీంతో కొందరు వర్షాకాలం మొత్తం పెరుగుకు దూరంగా ఉంటారు. అయితే వర్షాకాలంలో పెరుగు తినడం వల్ల అందరికీ జలుబు, దగ్గు వస్తుందనేది నిజంకాదని నిపుణులు చెబుతున్నారు. అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ క్రిటికల్ కేర్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ఆశిష్ మెహ్రోత్రా ఏం చెబుతున్నారంటే.. వర్షాకాలంలో పెరుగు తినకూడదనే నియమం అందరికీ వర్తించదు. పెరుగు ఎంత తాజాగా ఉంది, ఏ ఉష్ణోగ్రతలో తీసుకుంటున్నారు, వ్యక్తి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని పెరుగును ఆహారంలో చేర్చుకోవచ్చని తెలిపారు. ఫ్రిజ్ నుంచి తీసిన వెంటనే బాగా చల్లగా ఉన్న పెరుగును తినడం వల్ల కొంతమందికి గొంతులో అసౌకర్యం కలగవచ్చు. ముఖ్యంగా ఇప్పటికే సైనస్, అలర్జీ లేదా తరచుగా జలుబు వంటి సమస్యలు ఉన్నవారిలో చల్లటి ఆహార పదార్థాల వల్ల ఇబ్బంది అనిపించవచ్చు. అయితే పెరుగు నేరుగా జలుబు లేదా దగ్గుకు కారణమవుతుందని చెప్పడానికి ఆధారాలు లేవని నిపుణులు సూచిస్తున్నారు. అందువల్ల వర్షాకాలంలో పెరుగును పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. అయితే వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితిని బట్టి జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. పెరుగులో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి శరీరానికి మేలు చేసే సజీవ బ్యాక్టీరియా. ఇవి ఆరోగ్యకరమైన జీర్ణ వ్యవస్థకు సహాయపడతాయి. జీర్ణ సమస్యలు ఉన్నవారు కూడా తమ ఆహారంలో తగిన మోతాదులో తాజా పెరుగును చేర్చుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. సమతుల్య ఆహారంలో భాగంగా పెరుగును తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి మేలు కలగవచ్చు. అయితే ఏ ఆహారమైనా మితంగా తీసుకోవడం ముఖ్యం. ఫ్రిజ్ నుంచి తీసిన వెంటనే పెరుగు తినకుండా కొంతసేపు బయట ఉంచి సాధారణ ఉష్ణోగ్రతకు వచ్చిన తర్వాత తీసుకోవచ్చు. ఎప్పుడూ తాజాగా ఉన్న పెరుగునే తినాలి. రంగు, వాసన లేదా రుచి మారిన పెరుగును తీసుకోకూడదు. రుచికి తగినంత వేయించిన జీలకర్ర పొడి, నల్ల మిరియాల పొడి లేదా కొద్దిగా ఉప్పు కలుపుకోవచ్చు. పెరుగులో ఎక్కువగా మసాలాలు కలపాల్సిన అవసరం లేదు. పెరుగు తిన్న ప్రతిసారీ గొంతులో మంట, కఫం లేదా ఇతర అసౌకర్యాలు ఎదురైతే దాని వినియోగాన్ని తగ్గించడం మంచిది. అలాగే సైనస్, అలర్జీ వంటి సమస్యలు తరచుగా ఎదురయ్యేవారు తమ ఆరోగ్య పరిస్థితిని బట్టి ఆహారంలో మార్పులు చేసుకోవాలి. పాలు లేదా పాల ఉత్పత్తుల పట్ల అలెర్జీ లేదా అసహనం ఉన్నవారు పెరుగు తీసుకునే ముందు వైద్యుడు లేదా పోషకాహార నిపుణుడి సలహా తీసుకోవడం మంచిది. కాబట్టి వర్షాకాలంలో పెరుగు తింటే అందరికీ జలుబు, దగ్గు వస్తాయనే అపోహను నమ్మాల్సిన అవసరం లేదు.

## నోటి పూత తగ్గడం లేదా?



నోటి పుండ్లు (నోటి పూత) చాలామందికి అప్పుడప్పుడు వస్తుంటాయి. చెంప లేదా నాలుకను అనుకోకుండా కొరుక్కోవడం, వేడి పదార్థాలు తినడం, ఒత్తిడి, ఐరన్, విటమిన్ ః12, ఫోలేట్ లోపాలు వంటి కారణాలతో ఇవి ఏర్పడవచ్చు. సాధారణంగా నోటి పూత వారం లేదా రెండు వారాల్లో వాటంతట అవే తగ్గిపోతాయి. అయితే అదే పుండు ఎక్కువకాలం కొనసాగితే మాత్రం నిర్లక్ష్యం చేయకూడదని వైద్యులు సూచిస్తున్నారు. వైద్య నిపుణుల ప్రకారం సాధారణ నోటి పుండ్లు ఒకటి నుంచి రెండు వారాల్లో తగ్గిపోతాయి. అయితే రెండు నుంచి మూడు వారాలకంటే ఎక్కువగా పుండు కొనసాగితే దాన్ని వైద్యుడు లేదా దంత వైద్యుడితో పరీక్షించించుకోవాలి. పూత పరిమాణం క్రమంగా పెరగడం, సులభంగా రక్తస్రావం కావడం, అంచులు గట్టిగా లేదా మందంగా మారడం వంటి మార్పులు కనిపిస్తే మరింత జాగ్రత్త అవసరం. ఇలాంటి లక్షణాలు ఉన్నంత మాత్రాన అది క్యాన్సర్ అని అర్థం కాదు. కానీ, కారణాన్ని తెలుసుకోవడానికి వైద్య పరీక్ష అవసరం. నోటి పూత పదేపదే ఒకే ప్రాంతంలో వస్తుంటే దానికి సాధారణ కారణం కూడా ఉండవచ్చు. పదునైన పంటి అంచు, సరిగ్గా సరిపోని డెంటల్ ఫిల్లింగ్ లేదా డెంచర్ వల్ల ఒకే ప్రాంతంలో నిరంతరం రాపిడి ఏర్పడితే పుండు మానకపోవచ్చు. అందువల్ల పుండుకు మందు రాసుకోవడం మాత్రమే కాకుండా, దానికి కారణమవుతున్న రాపిడిని గుర్తించి సరిచేయడం కూడా ముఖ్యమే. నోటి పుండుతో పాటు కొన్ని ఇతర లక్షణాలు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించడం మరింత ముఖ్యం. రెండు వారాలకు మించి తగ్గని పుండు, నోటిలో నిరంతర ఎరుపు లేదా తెల్లటి మచ్చ, కారణం తెలియకుండా రక్తస్రావం, నోటిలో లేదా మెడలో గడ్డ, మింగడంలో ఇబ్బంది లేదా నొప్పి, నాలుక కదల్చడంలో ఇబ్బంది, గొంతు బొంగురుపోవడం, నోటిలో తిమ్మిరి, కారణం తెలియకుండా బరువు తగ్గడం. ఈ లక్షణాలు ఉన్నంత మాత్రాన నోటి క్యాన్సర్ ఉందని భావించాల్సిన అవసరం లేదు. అయితే అవి కొనసాగితే వైద్య పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలి.




## అక్టోబర్ 16 న 'నయీ నవేలీ'..

బాలీవుడ్ బ్యూటీ యామీ గౌతమ్ గత ఏడాది చేసిన 'హక్' విమర్శకుల నుంచి ప్రశంసలు అందుకోవడంతో పాటు పలు అవార్డులను కూడా రాబట్టింది. అదే జోష్‌తో ఆమె ఇటీవల 'ధురంధర్: ది రివెంజ్'లో కీలక పాత్రలో కనిపించి బ్లాక్ బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. ఇక ఇప్పుడు ఆమె మరో విభిన్నమైన కథతో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమయ్యారు. బాలాజీ మోహన్ దర్శకత్వంలో ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న సూపర్‌న్యాచురల్ హారర్-కామెడీ చిత్రం 'నయీ నవేలీ'. ఇందులో యామీ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. అమెజాన్ ఓఉఓ స్టూడియోస్, కలర్ ఎల్లో సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మీరట్ నేపథ్యంలో సాగే ఈ కథలో, అల్లకల్లోలంగా ఉన్న ఒక కుటుంబంలోకి అడుగుపెట్టి అందరికీ సంతోషాన్ని పంచే పర్ఫెక్ట్ కోడలిగా యామీ కనిపిస్తారు. అయితే, ఆమె ప్రవర్తన చూసి బావకి అనుమానం వచ్చి, ఆమె ఒక చేతబడి చేసే మహిళ అని భావించడంతో అసలు కథ మొదలవుతుందని సమాచారం. ఇప్పటికే షూటింగ్ ప్రారంభం కాగా.. తాజాగా, ఈ చిత్రాన్ని దసరా పండగ కానుకగా అక్టోబర్ 16, 2026న దేశవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. కామెడీ, ఫాంటసీ, అడ్వెంచర్ మేళవించిన పాత్రలో యామీ నటన సినిమాకే హైలైట్‌గా నిలవనుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ పాత్రకు యామీ గౌతమ్ మాత్రమే సరైన ఎంపిక అని నిర్మాత ఆనంద్ ఎల్ రాయ్ ప్రశంసించారు. ఈ కథకు కావాల్సిన అమాయకత్వం, కొంటెతనం రెండూ యామీలో మెండుగా ఉన్నాయని, తన పర్ఫార్మెన్స్‌తో సినిమాను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లారని అన్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌తో యామీ గౌతమ్ ఈ దసరాకి థియేటర్లలో అలరించబోతుండటం విశేషం.

## కష్టసమయంలో నన్ను కాపాడింది ఆ సినిమానే..



కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కుమార్తెగా రంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టిన అదితి శంకర్, తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును, ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నారు. తెలుగు, తమిళ భాషల్లో వరుస సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటున్న ఈ భామ,త్వరలోనే 'వన్స్ మోర్' చిత్రంతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యారు. విఘ్నేష్ శ్రీకాంత్ దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ డ్రామాలో అర్జున దాస్‌సరసన అదితి హీరోయిన్‌గా నటించగా, మిలియన్ డాలర్ స్టూడియోస్ బ్యానర్‌పై యువరాజ్ గణేశన్ నిర్మించారు. సోనా ఒలికల్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ సినిమా ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా సినిమా ప్రమోషన్లలో పాల్గొన్న అదితి శంకర్, ఈ ప్రాజెక్ట్ తనకు దక్కిన సమయం గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. కథ వినడానికి ముందు ఈ సినిమా నిర్మాత ఎవరని అడిగి తెలుసుకున్నానని, మిలియన్ డాలర్ స్టూడియోస్ సంస్థ కథల ఎంపికలో మంచి అభిరుచి కలిగి ఉంటుంది కాబట్టి కథ వినడానికి ఆసక్తి చూపించానని తెలిపారు. దర్శకుడు శ్రీకాంత్ కథ చెప్పడం ప్రారంభించిన కేవలం 15 నిమిషాల్లోనే ఈ సినిమా చేయడానికి ఓకే చెప్పేశానని అన్నారు. ఆ సమయంలో తనపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోల్స్, నెగెటివిటీ వచ్చాయని, ఆ ప్రతికూల పరిస్థితుల నుంచి బయటపడటానికి ఈ సినిమా తనకు ఎంతో ఉపశమనాన్ని ఇచ్చిందని అదితి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది 2 గంటల 15 నిమిషాల నిడివితో సాగే స్వచ్ఛమైన రొమాంటిక్-కామెడీ చిత్రమని, థియేటర్ల నుంచి బయటకు వచ్చేటప్పుడు ప్రేక్షకులకు ఒక మంచి అనుభూతిని ఇస్తుందని చెప్పారు.

## నెల్సన్ కుకింగ్ మామూలుగా లేదుగా..!




సూపర్ స్టార్ రజనీకాంత్, డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ కాంబినేషన్‌లో రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'జైలర్-2' నుంచి తాజాగా మొదటి పాటను వదిలారు మేక ర్స్.'అలా బోలెనో' అంటూ సాగే ఈ సాం గ్ ప్రోమోను గ్రాండ్‌గా విడుదల చేశారు. ఈ చిత్రానికి సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుం డగా.. ఈ పాటపూ అభిమానుల్లో భారీ హైప్ క్రియేట్ అయింది. ఇక ఈ పాటలో మరోవిశేషం ఏంటంటే.. ఇందులో పూర్ణ స్టెప్పులతో అలరించింది. ఇక 'జైలర్'లో 'నువ్వు కావాలయ్యా' సాంగ్‌తో ఓ ఊపు ఊపింది తమన్న. ఇప్పుడు జైలర్-2 లో 'అలా బోలెనో'తో పూర్ణ తన డ్యాన్స్‌తో ప్రోమోతోనే బజ్ క్రియేట్ చేసింది. కాగా.. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ అక్టోబర్ 15న ప్రపం చవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నది.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com